ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
గురువారం 11-06-2026 పేజీలు : 16

## నాడు హామీ ఇచ్చాడు... నేడు నెరవేర్చాడు

- బేడ బుడగ జంగం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన
- పేద, బడుగు, అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

4 పేజీలో...




19 పేజీలో...

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా భద్రతపై
## ప్రత్యేక దృష్టి

అరైవ్ అలైవ్ అవగాహన

ట్రాఫిక్ అమలు చర్యలను మరింత కట్టుదిట్టం సీపీ సుమతి




19 పేజీలో...

## యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం

- జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా
- యోగాంధ్ర -2026 పక్షోత్సవాల్లో భాగంగా కడప వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో యోగాసనాలు
- "ఫ్యామిలీ యోగా"లో 4 వేల మందికి పైగా పాల్గొన్న కుటుంబ సభ్యులు

5 పేజీలో...

## తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,తెలంగాణ ఉద్యమ కారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి
- తెలంగాణ ఉద్యమకారుల ఓయూ జేఏసీ చైర్మన్ ఎండి రహీం!!

కొల్లాపూర్ జూన్ 10 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ నియోజక వర్గం కోడేరు మండలంలో తెలంగాణ ఉద్యమకార అమరవీరులు శ్రీకాంత్ చారి గారి విగ్రహ ఆవరణంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం కర పత్రాన్ని స్థానిక ఉద్యమ కారులతో కలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, ఓయూ జెఎసి చైర్మన్ ఎండి రహీంలు విడుదల చేశారు. ముందుగా అమరుడు శ్రీకాంతాచారి కి జోహార్లు తెలుపుతూ ఘన నివాళు లర్పించారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ, జూన్ 21న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర ఉద్యమకారులు హాజరుకావాలని వాళ్లు పిలుపునిచ్చారు.

13 పేజీలో...

### ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల
## భారీ ఆయుధ నిల్వలు స్వాధీనం

కుట్రను భగ్నం చేసిన భద్రతా బలగాలు



16 పేజీలో...



## గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యం

**- సమిష్టిగా గ్రామ అభివృద్ధికి కృషి చేద్దాం.**

**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలో సర్పంచ్ గొల్లపల్లి అశోక్.**

**- వీధి దీపాలు,డ్రైనేజీ సమస్యలు,మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు**

నందిగామ:జూన్ 10(విజన్ ఆంధ్ర న్యూస్) : గ్రామ అభివృద్ధికి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యమని, సమిష్టిగా గ్రామ అభివృద్ధికి కృషి చేద్దామని ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామ పంచాయతీలో బుధవారం స్థానిక సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అధ్యక్షతన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా,రోడ్ల మరమ్మతులు,పెన్షన్ల మంజూరు వంటి ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పారిశుధ్యం, పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని,భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మన గ్రామం తరపున చేపట్టవలసిన పనులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే యాదగిరి, రెవెన్యూ శాఖ జిపిఓ అధికారి రాములు, ఇరిగేషన్ అధికారి లింగ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి అధికారి డాక్టర్ మోహన్,ఏపీఎం భగవాన్, వార్డుసభ్యులు గుండాల శ్రీనివాస్,మొగిలిగిద్ద మీనా అశోక్, తిగ్గాపూర్ సునీత రాజు,గొర్లపల్లి సప్న విజయ్, ఎర్రమొల జగన్,గుండాల మనీలా రవి,చిర్ర నరసింహులు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు మరియు,గ్రామ ఆశవర్కర్ జయమ్మ,మహిళా సంఘం అధ్యక్షురాలు రూపము,విఓఏ మానస, గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మహేశ్వరి, గ్రామ మాజీ వార్డుసభ్యులు గ్రామ పెద్దలు యువకులు నాయకులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన- డీఈఓ

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని అన్ని రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.ప్రత్యేకంగా ప్రోగ్రెసివ్ యాక్టివిటీకి సంబంధించిన పనులు మహబూబ్‌నగర్‌లోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించిన డీఈఓ, వాటిని రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ నెల 15వ తేదీ నాటికి ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు కే. శ్రీనివాసులు, వరలక్ష్మి, మొగులయ్య, గీతారాణి, కైసర్ జబిన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్/ జఫర్గడ్, జూన్ 10, (విజన్ ఆంధ్ర) : నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం జఫర్గడ్ మండలం దుర్గ్య తండా సమీపంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలకు ఆనుకొని ఉన్న స్థానిక దుర్గ్య తండా పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక స్థలాన్ని పాఠశాలకే కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రకృతి వనం, స్మశాన వాటిక ఏర్పాటుకు మరొక చోట గుర్తించిన ఎకరం స్థలాన్ని వెంటనే గ్రామ పంచాయితీకి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. మన ప్రాంత అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఒక్కో నియోజకవర్గంలో 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో 4గురుకులాలు 2600మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక అకాడమిక్ బ్లాక్, ల్యాబ్, హాస్టల్స్, ఉపాధ్యాయుల వసతి గృహాలు, క్రీడా మైదానాలతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పనుల పురోగతిపై నెలకు ఒకసారి పనుల ప్రోగ్రెస్ ను తయారు చేయాలని సూచించారు. మే 2027 వరకు పాఠశాల నిర్మాణ పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ కు స్పష్టం చేశారు. ఈ ఇంటిగ్రెటెడ్ పాఠశాలను బాలికలకే కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. బాలికల భద్రతతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఏడాదిలో ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు కానుకగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, ఆర్డీవో, తహసీల్దార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసమే కాటమయ్య రక్షణ కిట్ల పంపిణి

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 10, (విజన్ ఆంధ్ర) : ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గౌడ సోదరులకు భద్రత కల్పించాలనే ఉదేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య రక్షణ కిట్లను ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 678 మంది గౌడ సోదరులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ సోదరులు ప్రమాదాలకు గురి కాకుండా వారికి భద్రత కల్పించాలనే లక్ష్యంతో బిసి సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి ఉచితంగా కాటమయ్య రక్షణ కిట్లను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. 10వేల రూపాయల విలువ చేసే ఈ రక్షణ కిట్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొంది రక్షణ కిట్లు తీసుకున్న గౌడ సోదరులు వాటిని పక్కన పెట్టకుండా తప్పకుండా ఉపయోగించాలని సూచించారు. గ్రామాల్లో కుల సంఘాల ఆధ్వర్యంలో రక్షణ కిట్లను ఉపయోగించే విధంగా చూడాలని ఎక్సైజ్ శాఖ పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి మొత్తం 1679 కాటమయ్య రక్షణ కిట్లు మంజూరు అయ్యాయని ఈ రోజు పంపిణి చేసుకుంటున్న 678తో కలుపుకొని ఇప్పటి వరకు 1558 రక్షణ కిట్లను పంపిణి చేసుకున్నామని తెలిపారు. ప్రమాదానికి గురైన కుటుంబాలకు ప్రభుత్వం 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి, ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కల్లు గీత కార్మీకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్య ప్రయాణంలో నేడు ఒక చారిత్రాత్మక మైలురాయి

**దేశ రాజకీయ చరిత్రలో సువర్ణ అధ్యాయం.4,399 రోజుల సుపరిపాలన ప్రజాస్వామ్య పాలనతో మోదీ సరికొత్త రికార్డు. భూపాలపల్లి జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు**

భూపాలపల్లి జిల్లా జూన్ 10 (విజన్ ఆంధ్ర ) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలో అత్యధిక కాలం సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించడం ప్రతి భారతీయుడికి అపార గర్వకారణం. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ శివాలయంలో గ్రామ భూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మందల జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ గౌరి సమేత గంగాధరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీ గారికి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అలాగే మాతృభూమి సేవలో మరింత శక్తి కలగాలని ప్రార్థించాము.మోదీ నాయకత్వంలో దేశం సేవ, సుశాసన్, గరీబ్ కల్యాణ్, వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆయన ప్రజా జీవితంలోని ప్రతి రోజు మా భారతి సేవకు, 146 కోట్ల భారతీయుల సంక్షేమానికి అంకితమైంది. 2014 మే 26న దేశ ప్రధానిగా మొదటిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, 2019 మరియు 2024 ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు తిరుగులేని ప్రజాదరణతో మోదీ గారు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. గత పాలకుల వలె కాకుండా ఎలాంటి విరామం లేకుండా 4,399 రోజుల పాటు నిరంతరాయంగా ప్రజాస్వామ్యయుతంగా ప్రధానిగా ఈ ఘనత సాధించడం యావత్ దేశానికి గర్వకారణం.

నేడు 146 కోట్లకు పైగా ఉన్న జనాభా విభిన్న సవాళ్లతో కూడిన భారతదేశాన్ని ప్రధాని మోదీ గారు ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టారు. డిజిటల్ విప్లవం, ఆర్టికల్ 370 రద్దు, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు మోదీ గారు. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ గారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.

–భారత మాత సేవలో గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి శ్రీ గంగాధరేశ్వర స్వామి మరింత శక్తి, ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.

ఈ పూజా కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నరాల కొమురయ్య గారు మందల రఘునాథ్ రెడ్డి గారు సీనియర్ నాయకులు మందల రామచంద్రారెడ్డి గారు బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి గారు ఆర్.ఎం.పి డాక్టర్ ఎడ్ల శంకర్ గారు శివనాత్రి శ్రీను గారు మద్రి అశోక్ గారు కూడా పాల్గొని మోదీ గారి నిరంతర దేశసేవకు విజయం చేకూరాలని ప్రార్థించారు.



## 99 ప్రణాళికలో భాగంగా వెల్జర్లలో గ్రామసభ

**- పరిశుభ్రత, తాగునీరు, జల సంరక్షణపై అవగాహన**

**- గ్రామ కార్యదర్శి యాదయ్యకు ఘన వీడ్కోలు.. బాల మల్లేష్‌కు స్వాగతం**

ఫరూక్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 10: గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 ప్రణాళికలో భాగంగా వెల్జర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, గ్రామ కార్యదర్శి బాల మల్లేష్ ఆధ్వర్యంలోగ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం, వరదల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.వర్షాకాలంలో నీటి నిల్వలు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. జల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు.మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, వన మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న యాదయ్యకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు.గ్రామ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. అలాగే నూతనంగా గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బాల మల్లేష్‌కు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతో గ్రామ సమస్యలు సఫలీకృతం

**- ప్రజల సమస్యలకు గ్రామ సభలు ఎంతో దోహదపడతాయి**

**- నందిగామ ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్**



నందిగామ:జూన్ 10(విజన్ ఆంధ్ర న్యూస్) : గ్రామ సభలతోనే గ్రామ సమస్యలు సఫలీకృతం చెందుతాయని,ప్రజల సమస్యలకు గ్రామ సభలు ఎంతో దోహదపడతాయని నందిగామ ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీలో స్థానిక ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్, అధికారులు మాట్లాడుతూ గ్రామసభల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో,గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అర్హులకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు సమర్థవంతంగా జరుగుతాయన్నారు.గ్రామస్తులు ప్రత్యేక గ్రామసభలతో పాటు గ్రామపంచాయతీ నిర్వహించే ప్రతి గ్రామసభలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు.గ్రామసభలలో పచ్చదనం పరిశుభ్రత, పారిశుధ్యం,పర్యావరణ పరిరక్షణ, భూసమస్యలు, వ్యవసాయం, ఆరోగ్యం, తాగునీరు,సాగునీరు,విద్యుత్ సరఫరా, అంగన్‌వాడీ కేంద్రాలు,ఉపాధి హామీ పనులు, గ్రామాభివృద్ధికి సంబంధించినటువంటి కార్యాచరణ ప్రణాళికలు రూపొందుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ చక్రధర్ గౌడ్, నందిగామ ఎస్ఐ దేవరాజ్,పంచాయతీ కార్యదర్శి రాజు,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,శివగళ్ల ప్రవీణ్,శివగళ్ల సురేష్,పట్నం కృష్ణ యాదవ్,బొమ్మగళ్ళ నరసింహులు,కిట్టు, నాయకులు శివకుమార్,మురళి,ఏకుల అంజయ్య,అబీరెడ్డి,కేశమోని రాశేఁదర్, అంగన్వాడీ టీచర్లు,ఆశవర్కర్లు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

**ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

అక్కన్నపేట జూన్ 10 విజన్ ఆంధ్ర : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, పర్యాటకం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు గౌరవెల్లి రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు నీరందించేలా కాలువల నిర్మాణం కోసం రూ.437 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అక్కన్నపేట మండలంలో 80 ఎకరాల విస్తీర్ణంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేయించి, రూ.44 కోట్ల నిధులు సాధించారని, ఈ విద్యా సంవత్సరంలో కళాశాల ప్రారంభం కానుందని వెల్లడించారు.

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు రూ.82 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. యువత స్వయం ఉపాధి కోసం సెట్విన్ శిక్షణ కేంద్రం ద్వారా ప్రత్యేక కోర్సుల్లో శిక్షణ అందించే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ ఆధునీకరణ, పశుసంపద అభివృద్ధి, రైతుల ఆర్థిక ప్రగతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించి, వివిధ కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు చేపట్టినట్లు చెప్పారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

తెలంగాణలో తొలి గ్లాస్ బ్రిడ్జిని హుస్నాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుంటున్నారని, హుస్నాబాద్-కరీంనగర్ నాలుగు లైన్ల రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. హుస్నాబాద్ పట్టణ సుందరీకరణ, ఆలయాల అభివృద్ధి, రహదారుల విస్తరణకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో గురుకుల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.180 కోట్లతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**- జూన్ 21న ఇందిరాపార్క్‌లో భారీ స్థాయిలో ఉద్యమకారుల సమ్మేళనం**

**- ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్, ఇంటి స్థలాల డిమాండ్ల కోసం పోరాటం**

షాద్‌నగర్, విజన్ ఆంధ్ర, జూన్ 10: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఈ దిశగా ఉద్యమకారుల హక్కుల సాధన కోసం జూన్ 21న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు.

ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం షాద్‌నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ముందుగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఉద్యమకారులతో కలిసి సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం శతాబ్ద కాలంలోనే అతిపెద్ద ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులకు ఇప్పటికీ తగిన గుర్తింపు, సంక్షేమ ఫలాలు అందలేదని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించడం స్వాగతించదగిన విషయమని పేర్కొన్నప్పటికీ, పోలీసు కేసులు లేని కారణంగా నిజమైన ఉద్యమకారులు గుర్తింపు కోల్పోయే పరిస్థితులు తలెత్తవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లుగా 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు, ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డుల జారీ, నెలవారీ పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఇప్పటికే పలువురు మంత్రులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సముచిత గుర్తింపు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. జూన్ 21న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురావస్తు, సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాంగులాల్ నాయక్, విద్యార్థి నేత జాంగారి రవి, శ్రీనివాస్ రెడ్డి, మేకల వెంకటేష్, రవికుమార్ గౌడ్, బోరెల్లి సురేష్, రహీమ్, కుడుముల మల్లేష్, ప్రసాద్, సింధం వితలయ్య, శేఖర్ గౌడ్, సింగపాగ శివ, సమేల్, రామకృష్ణ, చింటు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం - ఎంపీడీవో క్రాంతికుమార్



పెద్ద శంకరంపేట్: జూన్ 10: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా, పెద్ద శంకరంపేట్ మండలం బుజురాంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాప్రత్యేక గ్రామ సభ నిర్వహించబడింది.

గ్రామ సభలో వర్షాకాల సంసిద్ధత, తాగునీటి సరఫరా, గ్రామ పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమాల గ్రామాభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, పచ్చదనం, తాగునీటి సదుపాయాలు ప్రజల సమస్యపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలు తెలియజేసిన సమస్యలు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ గౌడ్, ఏపీఓ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్, వివిధ శాఖ అధికారులు, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన నరేంద్ర మోదీ



కల్వకుర్తి జూన్ 10 (విజన్ ఆంధ్ర) భారతదేశ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలకు పైగా నిరంతరాయంగా సేవలందిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న నరేంద్ర దామోదర్ దాస్ మోదీ మరింత కాలం దేశానికి నాయకత్వం వహించాలని కోరుతూ బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని ప్రత్యేక అర్చనలు చేశారు. దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని, భారతదేశం పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశ ప్రధానమంత్రిగా సుదీర్ఘ కాలం పాటు సేవలందిస్తున్న నాయకుడిగా నరేంద్ర మోదీ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో భారత గౌరవ ప్రతిష్ఠలను పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బోడో నరసింహ, మున్సిపల్ సభ్యుడు ఎనుగొండ రామకృష్ణ, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వాగుల్ దాస్ నరేష్ గౌడ్, యువమోర్చా జిల్లా నాయకుడు ధన్నోజు నరేష్ చారి, పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లూరి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, మద్రిపల్లి సురేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి



బోథ్, జూన్ 10, (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని అటవీశాఖ బోథ్ రేంజ్ అధికారి కవిత అన్నారు.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక భాగంగా బుధవారం బోథ్ మండలం కౌట- బి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అటవీ శాఖ సౌజన్యంతో మొక్కలను నాటారు. అనంతరం

అటవీ శాఖ రేంజ్ అధికారి కవిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడడం ద్వారా ప్రకృతి సమతుల్యతను పరిరక్షించవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె అన్నారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి స్వామి, ఉప సర్పంచ్ ఇట్టేడి రమణ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిడుగు అశోక్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు వసంత్, నాగారావు, బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు వెండి పృథ్వీ, అబ్దుల్ రావుఫ్, రమణ గౌడ్ గొడిసెల తదితరులు పాల్గొన్నారు.

# నాడు హామీ ఇచ్చాడు... నేడు నెరవేర్చాడు

- బేడ బుడగ జంగం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన
- పేద, బడుగు, అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 10 : షాద్‌నగర్ నియోజకవర్గంలో పేద, బడుగు, అట్టడుగు వర్గాల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధి ధర్మమని పేర్కొంటూ... బేడ బుడగ జంగం కమిటీకి ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చారు. బేడ బుడగ జంగం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి తన మాట నిలబెట్టుకున్న నాయకుడిగా మరోసారి గుర్తింపు పొందారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలంటే వారికి మౌలిక వసతులు, సంఘటిత వేదికలు అవసరమని భావించిన ఎమ్మెల్యే, గతంలో బేడ బుడగ జంగం కమిటీ సభ్యులకు స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. బుడగజంగాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఇంటి స్థలాన్ని వర్క్ రిజిస్ట్రేషన్ చేసి, సుమారు రూ.20 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్--చేగూర్ రోడ్డులో విశ్వసాయి వెంచర్‌లో బుడగజంగాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...సమాజ అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడమే కాదని, అట్టడుగు వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. బేడ బుడగ జంగం వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వర్గాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం, వారి సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనకు కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి వర్గం అభివృద్ధి చెందితేనే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బేడ బుడగ జంగం కమ్యూనిటీకి ఈ భవనం భవిష్యత్తులో సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా చర్యలు తీసుకోవడమే ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యమని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని,నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా తమకు సొంత భవనం కావాలనే ఆకాంక్ష ఉండేదని, ఎమ్మెల్యే చొరవతో అది నెరవేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని తమ వర్గానికి గౌరవాన్ని తీసుకొచ్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం బేడ బుడగ జంగం వర్గంలో కొత్త ఆశలు నింపడమే కాకుండా, అట్టడుగు వర్గాల సంక్షేమంపై ప్రజాప్రతినిధుల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, పేదల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ రాజు నాయక్, మురళీమోహన్ (అప్పి), దిలీప్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, శ్రీను నాయక్, శ్రీశైలం గౌడ్, జయప్రకాష్, మంగ అశోక్ ముదిరాజ్, సుదర్శన్, రోమియో రమేష్, అన్వర్‌తో పాటు ఎస్సీ బేడ బుడగజంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు, సంఘ ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి: ఏబీవీపీ

కల్వకుర్తి జూన్ 10 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కల్వకుర్తి శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎంఈవో శంకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్యలు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర సౌకర్యాల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి అందేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలల్లో స్టేషనరీ, పుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని కోరారు.




విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని విద్యాసంస్థలు నిబంధనల మేరకు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటికొండ ప్రశాంత్ యాదవ్‌తో పాటు శివరాం, చరణ్, భరద్వాజ్, నర్సింహా, ప్రణీత్, సిద్ధార్థ్, శ్రీశైలం, హేమంత్, కృష్ణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన- డీఈఓ



మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని అన్ని రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.ప్రత్యేకంగా ప్రోగ్రెసివ్ యాక్టివిటీకి సంబంధించిన పనులు మహబూబ్‌నగర్‌లోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించిన డీఈఓ, వాటిని రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ నాటికి ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు కే. శ్రీనివాసులు, వరలక్ష్మి, మొగులయ్య, గీతారాణి, కైసర్ జెబిన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఈడుగోనిపల్లిలో కేతి బచావో' అవగాహన సదస్సు



అయిజ జూన్ 10,( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో ఈడుగోనిపల్లి గ్రామంలో జిల్లా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జగ్గు నాయక్ ఆధ్వర్యంలో 'కేతి బచావో' కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు తగ్గించి, పచ్చి రొట్ట, పశువుల ఎరువు, నానో ఎరువులను వాడాలని అన్నారు,ప్రస్తుత వానాకాలంలో పెసర, మినుము, అలసంద, రాగులు, కొర్రలు వంటి స్వల్పకాలిక పంటలే సురక్షితం,ప్రభుత్వ పథకాల కోసం రైతులందరూ తప్పనిసరిగా వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల బడే సాబ్, ఉపసర్పంచ్ గోవిందమ్మ, ఏవో జనార్ధన్, ఏఈవో అనిల్ కుమార్, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి

## ఒకరికి 10 కేజీల బియ్యం అందించాలి

కొత్తకోట జూన్ 10(విజన్ ఆంధ్ర): కొత్తకోట రాష్ట్ర ప్రభుత్వం పేదలైన అన్ని వర్గాల ప్రజలకు రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఒకరికి 10 కిలోల చొప్పున బియ్యం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు బుధవారం నాడు కొత్తకోట తాసిల్దారు సుభాస్ నాయుడుకు విన్నతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతున్నాయని వీటికి తోడు నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని సామాన్య ప్రజలు ఏమి తినేటట్టు లేదు ఏమి కొనేటట్టు లేదు అన్నట్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని ఆయన చెప్పారు తొమ్మిరకాలైన నిత్యవసర వస్తువులు గోధుమలు చక్కెర కందిపప్పు మంచి నూనె బెల్లం గోధుమపిండి చింతపండు పసుపు ప్రస్తుతము రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యం ఒక మనిషికి ఆరు కిలో కేజీల నుండి 10 కేజీల బియ్యం పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో తొమ్మిది రకాల వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు ఈ



కార్యక్రమంలో భవన నిర్మాణ కాఫీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కావలి చిన్న వెంకటయ్య భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు అస్కనీ శ్రీనివాసులు మాజీ అధ్యక్షులు దేశి ఆశన్న ముంత వెంకటయ్య హ మాలి కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నెల్లూరి కురుమన్న నందిమల్ల నాగన్న ధార మోని వెంకటయ్య అమ్మపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం

- జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా
- యోగాంధ్ర -2026 పక్షోత్సవాల్లో భాగంగా కడప వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో యోగాసనాలు
"ఫ్యామిలీ యోగా"లో 4 వేల మందికి పైగా పాల్గొన్న కుటుంబ సభ్యులు

కడప,జూన్ 10 (విజన్ ఆంధ్ర) మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా పేర్కొన్నారు.యోగాంధ్ర పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో కడప నగరపాలక సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో సుమారు 1000 కుటుంబాలకు చెందిన 4 వేల మందికి పైగా హాజరైన వారికి.. మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జేసీ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్, కడప నగర కమీషనర్. హెచ్.ఎస్. భావన హాజరై యోగాసనాలు వేసి జిల్లా ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ సందర్భంగా జేసీ డా. నిధీ మీనా మాట్లాడుతూ..జూన్ 21న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెటగిరీలకు చెందిన సుమారు 4 వేల మందికి పైగా హాజరై యోగాసనాలు వేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే 16వ తేదీన గండికోట పర్యాటక క్షేత్రంలో నిర్వహించే "టూరిజం, హెరిటేజ్ యోగా" థీమ్ తో నిర్వహించే కార్యక్రమంలో



జిల్లా ప్రజలు విశేషంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.యోగా సాధనతో మానసిక సమస్యలు, శారీరక రుగ్మతల నుండి విముక్తితో పాటు మంచి జీవనశైలి కూడా అలవడుతుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు యోగా ఆసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.

సబ్ కలెక్టర్, కడప నగర కమీషనర్ హెచ్.ఎస్. భావన మాట్లాడుతూ కడప నగరంలో "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం నగర ప్రజల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనడం ఆనందదాయకమైన విషయం అన్నారు. ఈ రోజు "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో జిల్లాలోని అన్ని కుటుంబాలకు యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ జిల్లా ఆయుష్ శాఖ తరుపున మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో కడప ఆర్‌డిఓ మురళి,ఎస్డీసి హరిప్రసాద్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజలక్ష్మి, జిల్లా ఆయుష్ నోడల్ అధికారి రవికుమార్, డిఎమ్ హెచ్ఓ డా.నాగరాజు తదితర జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పలువురు ఉద్యోగులు,ఎన్జీవో ప్రతినిధులు,మెప్మా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పతి దేవుళ్ల 'సభా' పర్వం.. లోగుట్టు పెరుమాళ్లకెరుక

**- మీడియాకు సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా గ్రామసభ.**

**- భార్యల స్థానంలో భర్తల హల్‌చల్‌ను కప్పిపుచ్చేందుకే సమాచార లోపమా.... ??**

**- అధికారుల తీరుపై స్థానిక విలేకరులు,మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం**

నందిగామ:జూన్ 10(విజన్ ఆంధ్ర న్యూస్) : మహిళలు ప్రజాపాలనలో భాగస్వాములు కావాలని రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఆశయం క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతోంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభ ఇందుకు సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల్లో గెలిచింది మహిళా వార్డు సభ్యులైతే.. సభకు హాజరై, కుర్చీలు అలంకరించి, నిర్ణయాలు తీసుకుంటున్నది మాత్రం వారి 'పతిదేవుళ్లే' కావడం గమనార్హం. ఈ 'భర్తల రాజ్యం' తీరుపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

మీడియాను దూరం పెట్టడం వెనుక అంతర్యం ఏంటి....?

గ్రామసభ సమాచారాన్ని స్థానిక మీడియా మిత్రులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏంటని ఇప్పుడు మండలంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. గ్రామసభ అంటే ప్రజల సమస్యలను చర్చించే వేదిక, దానికి విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, నందిగామ పంచాయతీ అధికారులు మాత్రం గుట్టుచప్పుడు కాకుండా సభను కానిచ్చేయాలని చూడటం వెనుక అసలు రంగు బయటపడింది. మహిళా వార్డు సభ్యుల స్థానంలో వారి భర్తలు వచ్చి సభను నడిపిస్తున్న వ్యవహారం ఎక్కడ మీడియా




కంటికి చిక్కి, రచ్చకెక్కుతుందోననే భయంతోనే జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకుండా దాచారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

!! రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు.. వెలవెలబోతున్న సభలు...!!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని స్వతంత్ర శక్తులుగా తీర్చిదిద్దాలని భావించాయి. కానీ నందిగామ గ్రామ పంచాయతీలో మాత్రం మహిళా వార్డు సభ్యుల ఉనికి కేవలం రికార్డులకే పరిమితమైంది. తాజాగా జరిగిన అధికారిక గ్రామసభకు మహిళా సభ్యులు పూర్తిగా గైహాజరయ్యారు. వారి స్థానంలో భర్తలు వచ్చి వీరవిహారం చేస్తుంటే, ప్రభుత్వ ఆశయాలు తుంగలో తొక్కుడుకు గురవుతున్నాయని సామాజిక విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

!! ప్రేక్షక పాత్రలో అధికారులు..'చూసి చూడనట్లు'వ్యవహారం...!!

ఈ మొత్తం వ్యవహారంలో అక్కడే ఉన్న ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధుల తీరు మరింత వివాదాస్పదంగా మారింది. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధి మాత్రమే సభకు హాజరుకావాలి. కానీ, మహిళా సభ్యుల స్థానంలో వారి భర్తలు యథేచ్ఛగా కూర్చొని మాట్లాడుతున్నా అధికారులు కనీసం అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం. ఒకవైపు భర్తల రాజ్యం, మరోవైపు మీడియాకు సమాచారం ఇవ్వకుండా దాచడం చూస్తుంటే అధికారుల ఉదాసీనత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని మండల ప్రజలు మండిపడుతున్నారు.

!! చర్యలు తీసుకోకుంటే కలెక్టరేట్ ఆశ్రయిస్తాం..!!

పాలకుల,అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామసభలు వెలవెలబోతున్నాయని, ప్రజాస్వామ్య స్ఫూర్తి నశించిపోతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,నందిగామ గ్రామ పంచాయతీలో సాగుతున్న ఈ 'భర్తల రాజ్యానికి'అడ్డుకట్ట వేయాలని,మీడియాను దూరం పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.భవిష్యత్తులో జరిగే సభలకు మహిళా వార్డు సభ్యులే నేరుగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో కలెక్టరేట్ ఆశ్రయించడానికి వెనుకాడబోమని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## తిరుపతి జిల్లా ఓజిలి తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మిట్టపల్లి అశోక్ రెడ్డి



తిరుపతి : తిరుపతి జిల్లా ఓజిలి మండల నూతన తహసీల్దారుగా మిట్టపల్లి అశోక్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న ఆయనకు, మండల రెవెన్యూ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి, ఆయనకు అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారా నికి, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో పారదర్శకమైన పాలన అందించడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పరగూడెంలో గ్రామసభ..

**- పరిశుభ్రతపై సర్పంచ్ మల్లేశం కీలక సూచనలు**

**- తడి-పొడి చెత్త వేర్వేరు సేకరణతో గ్రామాలు పరిశుభ్రం: గ్రామం సర్పంచ్ మల్లేశం**

**- వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి**

చౌటకూర్ జూన్ 10 (విజన్ ఆంధ్ర):- మండలం ఉప్పరగూడెంలో గ్రామసభ పరిశుభ్రతపై సర్పంచ్ మల్లేశం కీలక సూచనలు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం ఉప్పరగూడెం గ్రామంలో బుధవారం నాడు గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సభలో గ్రామ అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా



సేకరించాలని అధికారులను, ప్రజలను కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువలు లేదా ఇతర సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.గ్రామ పరిశుభ్రతను కాపాడితేనే దోమలు, మురుగు నీటి వల్ల వచ్చే సీజనల్ వ్యాధులను నివారించవచ్చని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కృష్ణవేణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిలాష్, మహేందర్, శివ కుమార్, వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడి దాన్ పల్లి గ్రామసభలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై అవగాహన

-తాడి దాన్ పల్లి గ్రామసభలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై అధికారుల అవగాహన

- తడి-పొడి చెత్త వేర్వేరు సేకరణతో గ్రామాలు పరిశుభ్రం: ఎంపీడీవో శంకర్

- వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

చౌటకూర్ జూన్ 10 (విజన్ ఆంధ్ర) :- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చౌటకూర్ మండలంలోని తాడి దాన్ పల్లి గ్రామపంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కె. శంకర్,డిప్యూటీ ఎమ్మార్వో అనుదీప్, హాజరై గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు.గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన



సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా పారిశుద్ధ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే ఆధునిక సాగు పద్ధతులు, పంటల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన పురుగుమందులు, శిలీంద్రనాశక మందులను మాత్రమే వినియోగించాలని రైతులకు సూచించారు. పంటల దశను బట్టి వాడాల్సిన మందులు, వాటి మోతాదులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ సాగు చేస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు అనవసర ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పమేనోళ్ల అంజమ్మ,పంచాయతీ కార్యదర్శి సిద్దమ్మ,ఉపసర్పంచ్ ఎండి మౌలానా,ఎంపీడీఓ శంకర్,డిప్యూటీ ఎమ్మార్వో అనుదీప్,పోలీస్ శాఖ వారు నవీన్ అన్వార్ ,జి పి ఓ ఈశ్వర్,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ,అంగన్వాడీ టీచర్ మంజుల,వార్డ్ మెంబర్స్ రసూల్,ఫారిదా ,భానుచందర్ , జయమ్మ, అంజలి,బాలరాజ్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ కాశినాథ్ ,గ్రామ పెద్దలు రషీద్ ,అహ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలకాలి



### ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం ప్రారంభించిన ఎస్ఎస్ అగ్రిటెక్ యజమాని సిరికొండ తిరుపతిరావు..

#### పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ఖర్చుకు ఎలక్ట్రికల్ వెహికిల్స్ ఎంతో ఆదా..

భూపాలపల్లి జిల్లారేగొండ,జూన్10( విజన్ ఆంధ్ర ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఎస్ ఎస్ అగ్రిటెక్ ప్రొప్రైటర్ సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూంను బుధవారం ప్రారంభించారు.వాసవి మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం నందు ఎలక్ట్రికల్ స్కూటీలు, ఎలక్ట్రికల్ ఆటోలు, ఎలక్ట్రికల్ సైకిల్, అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేసినారు. కాలానుగుణంగా పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలను గమనించి, వాతావరణ కాలుష్యం కానటువంటి ఎలక్ట్రికల్ వెహికల్స్ లను ఉపయోగించు కోవాలని వినియోగదారులు, ప్రజలకు తెలియజేశారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా మొదటి రెండు రోజులు, ప్రతి వెహికల్ పై ఐదువేల తగ్గింపు ధరకు ఇస్తున్నామని,ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని నూ అగ్రిటెక్ తిరుపతిరావు కోరారు. ఎలక్ట్రానిక్ వెహికల్స్ ఉపయోగించుకునే నియోగదారులకు కావాల్సిన ధరలకు మాడల్ వెహికల్ అందుబాటులో ఉంటాయని, ఎలక్ట్రికల్ వెహికల్స్ తో కాలుష్య నివారణతో పాటు, డీజిల్ పెట్రోల్ ఖర్చులు ఎంతో ఆదా అవుతాయని ఇలాంటి అవకాశాలను తీసుకోవాలని నూ అగ్రిటెక్ యజమాని తిరుపతిరావు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు, కస్టమర్లు యువకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత పాఠ్యపుస్తకాల విక్రయానికి వేలం...

బోధన్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రావడం, అలాగే సిలబస్ మార్పులు చోటుచేసుకోవడంతో గత మూడు సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న పాత పాఠ్యపుస్తకాలను విక్రయించాలని కళాశాల యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ కౌసర్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటుచేసి, పాత పుస్తకాల విక్రయానికి బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ వేలం ఈ నెల 15న కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వ్యక్తులు, పుస్తక వ్యాపారులు ఇతరులు నిర్ణీత తేదీన కళాశాలకు హాజరై వేలంలో పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ నిక్కత్ కౌసర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్ర : మున్సిపల్ కమిషనర్ రమేష్

బెల్లంపల్లి జూన్ 10 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 9, 12, 14, 16, 20, 23 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, పారిశుధ్య చెత్త, హానికారక చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.

పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తదితర వస్తువులు



పర్యావరణానికి హానికరమని, అవి పూర్తిగా కుళ్లిపోవడానికి 400 నుంచి 500 సంవత్సరాల సమయం పడుతుందని వివరించారు.

బెల్లంపల్లి మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్రజలందరూ దీనికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత విషయంలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రజల సహకారంతో హరిత బెల్లంపల్లి లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు.

## తొర్రూరు పట్టణంలోని 11 12 13 14వ వార్డుల వార్డు సభ

### మున్సిపల్ చైర్మన్ శ్రీ తూనం శ్రవణ్ కుమార్ అధ్యక్షతన

తొర్రూరు జూన్ 08(ప్రజాసాక్షి) : తొర్రూరు మున్సిపల్ పరిధి లోని 11 12 13 14 వ వార్డ్ ల ప్రజా పాలన లో భాగంగా వార్డ్ సభ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం కమిషనర్ శ్యామ్ సుందర్ 14వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ సోమా రజనీ రాజశేఖర్ 11వ వార్డ్ కౌన్సిలర్. కర్నే.నాగరాజు12వ వార్డ్ కౌన్సిలర్ పద్మ కిషన్ నాయక్13వ వార్డు కౌన్సిలర్ బసవబోయిన ఐలమ్మ , ,వార్డ్,ప్రజలు,పాల్గొన్నారు.వార్డ్ ప్రజలు తమ సమస్యల ను ప్రజా ప్రతినిధుల కు కమిషనర్,కుధర్మాస్తులు.సమర్పించారు.పెన్షన్ లు గ్యాస్ పైసలు 500 200 యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ కావడం లేదని డ్రైనేజ్ పారిశుద్ధ సమస్య,త్రాగి నీరు.ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డ్ లు డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ పై సమస్య లను విన్నవించి కొన్నారు.మరి ఆ సమస్య ల



ను ఎప్పటి లోగా చేస్తామనే స్పష్ట మైన హామీ ఏమి ప్రజల కు హామీ ఇవ్వ లేదు. మున్సిపల్ చైర్మన్ తూనం .శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి సహకారంతో తొర్రూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలోముందు,ఉంచుతామనిప్రజాసమస్యలనుతీరుస్తామని అన్నారు.

### జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుమ్మడి



నల్లబెల్లి,జూన్ 10 (విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా నల్లబెల్లి గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి వేణు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర కీలకమని, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, చెక్ పవర్ పునరుద్ధరణకు పోరాడతానని తెలిపారు.తనపై నమ్మకంతో తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా

# రసభసగా కొనసాగిన గ్రామ సభ

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జూన్ 10:- నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియిజిక వర్గ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి పాలన లో భాగంగా బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ లో గ్రామ సభ నిర్వహించారు.ఈ సభలో ఒకే వర్గానికి చెందిన వారి ఆదిపత్యమే జరగటం విశేషం.ప్రజా పాలన ప్రగతి పాలన లో భాగంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యా, వైద్య, వ్యవసాయ, నీటిపారుదల పోలీస్, మరియు విద్యుత్ శాఖ అధికారులు నివేదికలు సమర్పించారు.

**భూకబ్జా చెంచా గార్ల హడావిడి**

బుధవారం రోజు జరిగిన ప్రజా పాలన ప్రగతి పాలన లో భాగంగా అల్లా కొండ ఖిల్లా ను పర్యాటక కేంద్రం కోసం తీర్మానం చెయ్యాలని కోరుతూ మరియు గతంలో ఖిల్లా లో లభ్యమైన విగ్రహాలు గురించి అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితికి చెందిన బాద్యులు నర్సింగ్ రావు మాట్లాడుతూ ఉండగ ఒకే వర్గానికి చెందిన ఇద్దరూ వ్యక్తులు నీ కెందుకు విగ్రహాలు ? విగ్రహాలు ఏం చేసుకుంటావని,ఖిల్లా గురించి ఎందుకు పట్టింపు అని నీలదీస్తున్న సమయంలో గ్రామ పంచాయతీ సభ్యులు, ప్రజలతో పాటు మండల అధికారులు ఉన్న ఒక్కడు నోరు విప్పలేదు



ఈ సంఘటన జరిగినప్పుడు కాంగ్రెస్, బి. ఆర్..ఎస్,. ఐ. ఏం తో పాటు బి. జె. పి అగ్ర నాయకులు కూడా ఉన్నారు చరిత్ర గురించి వివరిస్తూ ఉండగా అన్య మాతస్థులు అడ్డు తగలటం ఏమిటని నర్సింగ్ రావు ప్రశ్నించారు.ఇది ఇలా ఉండగా గ్రామంలో పురాతన విగ్రహాలు లభ్య మైతే రెవెన్యూ, లేదా పోలీస్ ద్వారా పురావస్తు శాఖ వారికి అప్ప జెప్పాలని నిబంధనలు ఉన్నాయని లభించిన విగ్రహాలు కరీంనగర్, లేదా హైదరాబాద్ మ్యూజియం లో పెడతారని నర్సింగ్ రావు వివరించారు.మరోవైపు ఖిల్లా భూములు కబ్జాలు కాకుండ పురా వస్తు శాఖ అధికారులు బాల్కొండకు రావడం భూకబ్జా దారులకు చెక్ పెట్టినట్లు కావడం వల్ల కొందరు భూ కబ్జా దారుల చెంచాలు జీర్ణించు కోలేక కొందర్ని రోడిలుగా తైయారు చేస్తున్నట్లు తెలుస్తుందని .నర్సింగ్ రావు ఆరోపించారు. ఇది ఇలా ఉండగా మన ఊరు - మన చరిత్ర గురించి తెలుసుకొని వారు చరిత్ర హీనులని, గతంలో కని పించ కుండా పోయిన విగ్రహాలు కరీంనగర్, హైదరాబాద్ మ్యూజియం లో పెట్టిస్తామని, అలాగే ఖిల్లా కు సంబశీదించిన సేంట్ భూమి కూడా భూ కబ్జా దారులకు పోనీయకుండా “ హైడ్రా “ పరిధి లోకి పురా వస్తు శాఖ పరిధి లోకి వెళ్తాయని నర్సింగ్ రావు ఈ సందర్భంగా వివరించారు.

**దేశ స్వాత్రంత్రం నుండి బస్టాండ్ లేదు.**

బాల్కొండ పేరుకే అసెంబ్లీ నియోజక వర్గం దేశ స్వాత్రంత్రం నుండి బస్టాండ్ లేదని ప్రయాణికులు రోడ్డుపై నిలుచుడి ప్రయాణం చేస్తున్నారని,బాల్కొండ లో ఉన్న ఏ రాజకీయా పార్టీ వారు బస్టాండ్ గురించి పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

## గుడుంబా స్వాధీనం పలువురి బైండోవర్

### - బైండోవర్ ఉల్లంఘించిన వారిపై పిడి యాక్ట్ ఉపయోగిస్తాం ఎక్సైజ్ సీఐ పవన్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 10 : బుధవారం రోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెజ్జంకి మండల వడ్డెర కాలనీ మరియు బేగంపేట గ్రామంలో ఎక్సైజ్ ఎస్సై రూప ఆధ్వర్యంలో నిర్వహించిన గుడుంబా దాడుల్లో వడ్డెర కాలనీలో సంపంగి బాలమల్లు వద్ద పది లీటర్ల గుడుంబా,పది కిలోల బెల్లం, రెండు కిలోల పటిక అలాగే బేగంపేట గ్రామంలో దున్నపోతుల లచ్చవ్వ వద్ద ఒక లీటర్ నాటు సారా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ముగ్గురు ముద్దాయిలను బెజ్జంకి తహసీల్దార్ ముందు హాజరుపరచి బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.స్టేషన్ పరిధిలో నాటుసార తయారీదారులను వదిలేది లేదని, బైండోవర్ ఉల్లంఘించిన వారిని జైలుకు తరలిస్తామని అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హుస్నాబాద్ ఎక్సైజ్ సి ఐ పవన్ హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎస్సై రూప తో పాటు హెడ్ కానిస్టేబుల్ కొండల్ రావు, కానిస్టేబుళ్లు సంపత్ మరియు శైలజ లు పాల్గొన్నారు.

## లోక్ ఆదాలత్ ను విజయవంతం చేయండి



బోథ్, జూన్ 10. (విజన్ ఆంధ్ర)లి బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిదిలో జూన్ 20 న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ ను కక్షిదారులు విజయవంతం చేయాలని బోథ్ జడ్జి కే సందీప్ తెలిపారు. బుధవారం ఆయన న్యాయవాదులతో కోర్టు ప్రాంగణంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో ఎక్కవ మొత్తంలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్, బార్ అసోసియేషన్ సెక్రటరీ రూపేందర్ సింగ్, ఆడెపు హరీష్, మహేష్, గంగసాగర్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సారు మా తాండ కు 300 మీటర్లు దూరంగా రిజర్వాయర్ నీరు బౌండ్రి ఏర్పాటు చేయండి

దౌల్తాబాద్ జూన్ 10 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం రాళ్లగుట్ట తండా గ్రామపంచాయతీ రామన్ కుంట తండా లో రైతులు నిరసన దిగారు అమ్మ చెరువు రిజర్వాయర్ ఏర్పాటుకు పంట పండించే భూములు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మేము పుట్టి పెరిగిన మా తండా మనుండి దూరం చేయకండి అంటూ అధికారులు వేడుకుంటున్న రైతులు. తాండకి 300 మీటర్ల దూరంలో నీరు వచ్చేటట్టుగా ఏర్పాటు చేయాలని రైతులు నిరసనకు దిగారు. మండల ఎమ్మార్వో వెంకటస్వామి ఎస్సై వేణు కుమార్ చేరుకొని రైతులకు హామీ ఇచ్చారు మీ తాండకు 300 మీటర్ల దూరంలో నీరు బౌండరీ వచ్చేటట్టుగా సహకరిస్తామని సంబంధిత అధికారి ఇరిగేషన్ ఏఈ పవన్ రెడ్డి కలిసి రైతులకు భరోసా కల్పించారు. ఏఈ పవన్ రెడ్డి కూడా రైతుల సమస్యలు పై అధికారులకు వెల్లడించి మీకు ఎలాంటి



ఇబ్బంది లేకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించి అనంతరం. ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నకుంట తండా రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దశాల వారీగా వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

### -తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి

తాండూరు, జున్ 10 (విజన్ ఆంధ్ర): వార్డు సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని, ప్రజలు తాండూరు అభివృద్ధికి సహకరించాలని అదేవిధంగా ప్లాస్టిక్ ను నివారించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో 27 వ వార్డు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వార్డ్ కౌన్సిలర్ స్వరూప మల్లేశం ఆధ్వర్యంలో వార్డు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తాండూరు పట్టణ జనాభాకు సరిపడా పారిశుద్ధ సిబ్బంది లేకున్నా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యనికి పెద్ద పీఠ వేస్తున్నామని అన్నారు. 27వ వార్డులో ప్రజలు మంచినీటి సమస్య ఉందని దృష్టికి తీసుకురావడం జరిగిందని త్వరలోనే బోరు వేస్తామని అన్నారు. ప్రజలు తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా త్యజించి సంచులను వాడాలని అన్నారు. ప్లాస్టిక్ వల్లే అనేక రోగాలు వ్యాపిస్తున్నాయని ప్లాస్టిక్ ను



నివారించాలని కోరారు. వార్డ్ జవాన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని వార్డు జవాన్ ను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ తరపున పోలీసులు సిసి కెమెరాలు ఏర్పాటు మహిళల భద్రత, తదితరఫల అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు కౌన్సిలర్ స్వరూప మల్లేశంతో కలిసి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్రెడ్డి, కానిస్టేబుల్ సాయప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్వార్ నగేష్, ఆర్ పి సుజాత, మున్సిపల్ జవాన్, సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి అభివృద్ధికి సింగరేణి సహకారం కోరిన చైర్పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, జూన్ 9 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం కోసం మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు మందమరి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులకు సింగరేణి ప్రహరీ గోడ అడ్డంకిగా మారిందని, దానిని తొలగించేందుకు అనుమతులు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఏఎంసీ ప్రాంతంలోని సింగరేణి పార్కును అభివృద్ధి చేసి కార్మికులు, కుటుంబ సభ్యులు, చిన్నారులకు వినోద వేదికగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఫంక్షన్ హాల్కు అదనపు సౌకర్యాలు కల్పించి ప్రజలకు మరింత ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. నిర్లక్ష్యానికి గురవుతున్న తిలక్ స్టేడియంలో చిన్నారుల ఆటవస్తువులు, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు ఏర్పాటు చేసి క్రీడా ప్రోత్సాహానికి కృషి చేయాలని సూచించారు.



ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి సింగరేణి స్థలాన్ని కేటాయించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిద్ధమవుతున్న నిరుపేదలకు భూసంబంధిత అడ్డంకులు తొలగించి సహకరించాలని జీఎంను కోరినట్లు తెలిపారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన ఈ అంశాలపై సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలకాలి

### ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్ర బెల్లంపల్లి: కమిషనర్ రమేష్

బెల్లంపల్లి జూన్ 10 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 9, 12, 14, 16, 20, 23 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, పారిశుద్ధ్య చెత్త, హానికారక చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.

పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తదితర వస్తువులు పర్యావరణానికి హానికరమని, అవి పూర్తిగా కుళ్లిపోవడానికి 400 నుంచి 500 సంవత్సరాల సమయం పడుతుందని వివరించారు.

బెల్లంపల్లి మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్రజలందరూ దీనికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత విషయంలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రజల సహకారంతో హరిత బెల్లంపల్లి లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు.

# చింతకానిలో మిన్నంటిన ఆవిర్భావ సంబరాలు

## – కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసిన అధికారులు, నేతలు...!

చింతకాని, జూన్ 02: విజన్ ఆంధ్ర...తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని చింతకాని మండల వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ కార్యాలయాల్లో తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, చింతకాని ఎస్ఐ ఎన్. వీరేందర్, డాక్టర్ అల్తాఫ్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, చింతకాని ఎస్ఐ ఎన్. వీరేందర్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్ష నెరవేరిన రోజు ఇదని, కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాగిన మలిదశ ఉద్యమం ఫలించిందని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలతో సాధించిన బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. నాగులవంచ, నేరడ, పందిళ్ళపల్లి, తిమ్మినేనిపాలెం పంచాయతీల్లోనూ పతాకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉప్పు సాకలో ప్రత్యేక గ్రామసభ

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 10 (విజన్ ఆంధ్ర ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఉప్పు సాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభకు మండల స్థాయి అధికారులు హాజరై ప్రణాళిక అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను





లింగాల గణపురం జూన్ 10 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

ప్రత్యేక గ్రామసభ యొక్క ముఖ్య అంశాలు సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ ఓ పారిశుద్ధ్యం, శుభ్రత, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ, సురక్షిత త్రాగునీరు,కాలానుగుణ వ్యాధులు రుతుపవనాల సంసిద్ధత,రుతుపవనాల సంసిద్ధతఓ ప్రజా ఆరోగ్యం,వరద నిర్వహణ ఓ నివారణ( గ్రామానికి ప్రత్యేకమైనది),సాంప్రదాయ వ్యవసాయం, ఎరువుల వినియోగం, వ్యవసాయ సలహాలు,వన మహోత్సవం (ప్లాంటేషన్), విద్యుత్ఓ పవర్ సప్లై మేటర్. మన ఊరు– మన ప్రణాళిక– మన అభివృద్ధి ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,ఎంపీడీఓ శివశంకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఆాజు రోహిణి గ్రాంజ డాక్టర్ ఉదయ్ కిరణ్ , ఇరిగేషన్ ఆాజు కిషోర్ , ఆాజు , ఫ్రీఆజు ఆాజు శంకర్ మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్ రాజ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండు ఏళ్ల ప్రజాసేవ..

## - మోదీ 4,399 రోజుల నిరంతర నాయకత్వానికి చేవెళ్లలో ప్రత్యేక పూజలు

**- దేశాభివృద్ధి మరింత ముందుకు సాగాలని ప్రార్థనలు**

**- మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి సాధించాలి: గౌండ్ల కృష్ణ గౌడ్, మల్గారి వైభవ్ రెడ్డి**

చేవెళ్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర): ప్రజల చేత వరుసగా ఎన్నికై 4,399 రోజులుగా దేశానికి అంకితభావంతో సేవలందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. మోదీ ప్రజాసేవలో విజయవంతమైన 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైభవ్ రెడ్డి, కృష్ణ గౌడ్, మాట్లాడుతూ... సేవ, అభివృద్ధి, విశ్వాసం అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రగతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. యోగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం, మహిళల సాధికారతకు తీసుకొచ్చిన చర్యలు, మౌలిక సదుపాయాల విస్తరణ, వందే భారత్ రైళ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ వేదికపై మోదీ ప్రత్యేక గుర్తింపును చాటుకున్నారని అన్నారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం మరింత వేగంగా కొనసాగి భారతదేశం ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి మనిషా, పెద్దోళ్ల దయాకర్, నాయకులు సామ మాణిక్య రెడ్డి, దేవుని శర్వలింగం, ఆంజనేయులు గౌడ్, అడ్డెల్ల శ్రీనివాస్, వెంకటేష్ పాగ, సత్యనారాయణ, అగ్రపల్లి అశోక్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, మల్గారి మధుకర్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి, కరికె సత్యం, యాదయ్య, అల్లాడ అభిషేకర్ రెడ్డి, వడ్డేగని, కరుణాకర్, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శివ, రవి, బీజేపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య అక్రమ బోరు తవ్వకంపై ఉద్రిక్తత

**ప్రభుత్వ బోరుకు 10 మీటర్ల దూరంలో కొత్త బోరు తవ్వకానికి స్థానికుల అడ్డుకట్ట**

**అధికారుల జోక్యంతో పనులు నిలిపివేత.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**కాలనీవాసుల ఆందోళనతో సంఘటన స్థలానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు**

**వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారుల స్పష్టం**



కుత్బుల్లాపూర్, జూన్ 10 (విజన్ ఆంధ్ర):జనావాసాల నడుమ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు చేపట్టేందుకు చేసిన ప్రయత్నం స్థానికుల నిరసనతో నిలిచిపోయింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరుకు అత్యంత సమీపంలో మరో బోరు తవ్వేందుకు యజమాని ప్రయత్నించడంతో సంజీవయ్య నగర్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు స్థానికుల ఆందోళన, ప్రజాప్రతినిధుల జోక్యం, రెవెన్యూ అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలను నిలిపివేశారు. కాలనీలో ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుమారు 12 సంవత్సరాల క్రితం 6 అంగుళాల బోరును ఏర్పాటు చేసింది. అయితే అదే బోరుకు కేవలం 10 మీటర్ల దూరంలో మరో 6 అంగుళాల బోరు తవ్వేందుకు యజమాని చర్యలు ప్రారంభించడంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కాలనీ అధ్యక్షుడు యాదగిరి సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ బోరుకు సమీపంలో మరో బోరు తవ్వడం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, కాలనీలోని ప్రజల తాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ తవ్వకాలను అధికారులు వెంటనే అడ్డుకోవాలని కోరారు. స్థానికుల అభ్యంతరాలను పట్టించుకోకుండా బోరు తవ్వకాలను కొనసాగించేందుకు యజమాని ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాధ్, విజయ్ కుమార్ యాదవ్, స్థానిక కాలనీ మహిళలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి బోరు తవ్వకాలను అడ్డుకున్నారు. అంతేకాకుండా సంఘటన స్థలం వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలు, నీటి సమస్యలపై ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని అక్రమ బోరు తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని యజమానికి సూచించారు. దీంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్తత కొంతవరకు తగ్గింది. అనంతరం సమాచారం అందుకున్న ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు, వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ బోరు తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బోరు తవ్వకాలకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలకు వచ్చిన యంత్రాలు, వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. దీంతో కొంతసేపు ఉద్రిక్తంగా మారిన వాతావరణం సద్దుమణిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యాదగిరి, రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాధ్, విజయ్ కుమార్ యాదవ్, కాలనీ మహిళలు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

**"భూగర్భ జలాల రక్షణ అందరి బాధ్యత"**

జనావాసాల మధ్య విచక్షణారహితంగా బోర్లు తవ్వడం వల్ల భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు అక్రమ బోరు తవ్వకాలను అరికట్టాలని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ హనోకు

బెల్లంపల్లి, జూన్ 10 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని 8వ వార్డులో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనోకు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రత, డిఫెన్సివ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, మున్సిపల్ ఏఈ, ఎన్‌జీఓ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వార్డు పెద్దలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాంతి నిలయంలో ఆర్టిఐ రిపోర్టర్ మాగి ముఖేష్ జన్మదిన వేడుకలు...

బోనకల్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : బోనకల్ మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు బుధవారం మాగి ఫౌండేషన్ ఫౌండర్ మాగి ముఖేష్, జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం మాగి ముఖేష్ కుటుంబ సభ్యులు దివ్యాంగులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. శాంతి నిలయం నిర్వాహకులు మాగి ముఖేష్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ సెక్రటరీ మాగి ప్రశాంతి, మాగి ఫౌండేషన్ సభ్యులు మాగి యశ్వంత్, జిల్లా వాణి మండల రిపోర్టర్ జగదీష్,ప్రజా వేదిక మండల రిపోర్టర్ తెల్లబోయిన సుమన్, కొమ్మినేని భాస్కర్, వైయస్సార్సీపి బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేష్, రమేష్ సహకరించిన మిత్రులు కూరపాటి సురేష్, సర్దార్,తాళ్లూరి సురేష్, గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, కొండ గోపి, మర్రి కరణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

### - అడిషనల్ కలెక్టర్ భుజంగరావు..

బోధన్, జూన్10 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ భుజంగరావు పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 31వ వార్డు నుండి 38వ వార్డుల సంయుక్త వార్డుల సభను జరిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరు భాధ్యతగా ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకే అందించాలని, ఇంటి ముందున్న డ్రైనేజీలలో వేయకూడదన్నారు. మురుగునీరు మోరీలలో నిలుస్తే,దోమలు తయారయ్యి మలేరియా, డెంగీ, కలరా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, దోమల నివారణకు మోరీలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ గురించి వివరించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, ఇన్సూరెన్స్ స్కీంలు అమలుచేస్తుందని, ప్రజలు సరియైన సమయంలో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం నుండి లబ్ధిపొందాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి



మాట్లాడుతూ వార్డు సభల్లో వచ్చిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం మున్సిపాలిటీ నుండి కల్పించాల్సిన అన్ని రకాల సౌకర్యాలు,వీధుల శుభ్రత, డ్రైనేజి క్లీనింగ్, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్ల నిర్వహణ చేస్తున్నామన్నారు. బోధన్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మేనేజర్ రమేష్, ఎస్ఐ హబీబ్ ఖాన్, మెప్మా శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాలతో అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

### - కాలే యాదయ్య

చేవెళ్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14, 15, 16, 17, 18వ వార్డుల వార్డు సభను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ – మన సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా వనమహోత్సవాన్ని విజయవంతం చేయడం, ప్రజల భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల విజయానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, అత్తెల్లి మనిషాఅనంతరెడ్డి, ముడవత్ కృష్ణానాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, కవ్వాడి రాజవర్ధన్ రెడ్డి, పిసరి దామోదర్ రెడ్డి, వార్డు ప్రజలు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# చింతకాని సెంటర్లో రోడ్డు కాంట్రాక్టర్ దాష్టీకం మహనీయుల విగ్రహాలకు దక్కని గౌరవం...!

- చంద్రబాబుతో భేటీ అయిన బండి రత్నాకర్ విగ్రహం పునాది పూర్తిగా ధ్వంసం...!
- షేక్ మదర్ సాహెబ్ విగ్రహం గద్దెను కూల్చి తోపుడు బండిపై అనాథగా పడేశారు...!
- స్వాతంత్ర్య యోధులు, కుల సంఘాల విగ్రహాలైతే కూలుస్తారా అని గ్రామస్తుల ఆగ్రహం...!
- బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్...!

చింతకాని, జూన్ 02 విజన్ ఆంధ్ర... రోడ్డు పనుల పేరిట మహనీయుల విగ్రహాల పునాదులను జేసీబీతో కనికరం లేకుండా పెకిలించి, త్యాగాల చరిత్రను తుంగలో తొక్కేలా రోడ్డు కాంట్రాక్టర్ వ్యవహరించిన తీరుపై మండల వ్యాప్తంగా ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంటోంది. అభివృద్ధి ముసుగులో పూర్వీకుల కీర్తిని మంటగలిపే ఈ నీచపు చర్యను తెలుగుదేశం పార్టీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని ప్రధాన సెంటర్లో రోడ్డు విస్తరణ పనుల పేరుతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రెచ్చిపోయాడు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో స్వయంగా భేటీ అయి మండలానికి కోట్ల నిధులు తెచ్చిన బండి రత్నాకర్ విగ్రహం కింద ఉన్న పునాదిని సమూలంగా ధ్వంసం చేశాడు. దీంతో ఆ మహనేత విగ్రహం ఏ క్షణమైనా నేలకూలే దుస్థితికి చేరింది. అదే సెంటర్లో టీఆర్ఎస్ పార్టీని మండలంలో బలోపేతం చేసి, పార్టీ కోసమే ప్రాణాలు అర్పించిన షేక్ మదర్ సాహెబ్ విగ్రహం గద్దెను కూకటివేళ్లతో కూల్చివేసి, ఆ విగ్రహాన్ని నాలుగు గిర్ల తోపుడు బండి మీద అనాథ శవంలా నిర్దాక్షిణ్యంగా పడేశారు. ఈ గద్దెను 2005వ సంవత్సరంలో అప్పటి ఖమ్మం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. గత 28 రోజులుగా ఈ రెండు విగ్రహాలు శిథిలాలుగా రోడ్డున పడి ఉన్నా, కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పార్టీకి అడ్రస్ లేని రోజుల్లో తన భుజాలపై జెండా మోసిన త్యాగమూర్తి బండి రత్నాకర్. సొంత డబ్బులతో రోడ్లు, స్కూళ్లు, తాగునీటి పథకాలు ఏర్పాటు చేసి చింతకాని రూపురేఖలు మార్చిన నిర్మాత. పేద ప్రజల కోసం, పార్టీ కోసం తన వందల ఎకరాల భూమిని సైతం అమ్ముకున్న నిస్వార్థ నాయకుడు. అలాంటి వ్యక్తి విగ్రహానికి ఈ దుస్థితి పట్టించడం క్షమించరాని నేరం అని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరవేసి, పార్టీ కోసమే ప్రాణాలు వదిలిన నిజమైన కార్యకర్త ఎస్.కే. మదర్ సాహెబ్. ఆస్తులు, పొలాలు లేని ఆయన త్యాగాన్ని గుర్తించే పార్టీ విగ్రహం పెట్టింది. ఆవిగ్రహాన్ని ఇలా అవమానిస్తే కార్యకర్తలు సహించరు అని హెచ్చరించారు. ఇదే అధికార పార్టీ ఎమ్మెల్యే, మంత్రి విగ్రహం అయితే ఇలా గాలికి వదిలేస్తారాకోసం పోరాడిన స్వాతంత్ర్య యోధులు, సీపీఎం, న్యూ డెమోక్రసీ నాయకులు, కుల సంఘాల మహనీయుల విగ్రహాలైతే కూలుస్తారా దేవుడి విగ్రహాన్ని ముట్టుకుంటే చేతులు నరికేస్తారు కదామరి ప్రజల కోసం సర్వస్వం త్యాగం చేసిన నాయకుల విగ్రహాలను ఇలా రోడ్డుపై పడేస్తారా అని గ్రామస్తులు కన్నీటితో నిలదీస్తున్నారు. తన కమీషన్ల కోసం, పనులు త్వరగా ముగించుకోవడం కోసం కాంట్రాక్టర్ చరిత్రను చెరిపేస్తున్నాడు. త్యాగం విలువ తెలియని ఈ దుశ్చర్య వెనుక ఉన్న రాజకీయ పెద్దలు ఎవరు అధికారుల మౌనం దేనికి సంకేతం అని అనుబంధ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రజలు, ప్రజా నాయకుల విగ్రహాలను అవమానించిన కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టి, లైసెన్సును శాశ్వతంగా రద్దు చేయాలి. చింతకాని ప్రధాన సెంటర్లో బండి రత్నాకర్, షేక్ మదర్ సాహెబ్ కాంస్య విగ్రహాలను అన్ని హంగులతో నూతనంగా పునఃప్రతిష్ఠించాలి. పునర్నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును బాధ్యుడైన కాంట్రాక్టర్ నుంచే వసూలు చేయాలి. కాంట్రాక్టర్ గ్రామస్తులు, ఇరు పార్టీల నాయకుల సమక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలి. ముందస్తు నోటీసులు ఇవ్వకుండాప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా విగ్రహాలు కూల్చిన ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అభివృద్ధి పేరుతో త్యాగధనుల చరిత్రను అవమానించడం దారుణమని, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని తెలుగుదేశం, టీఆర్ఎస్ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో మండల వ్యాప్తంగా నిరసన దీక్షలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ విషయంపై చింతకాని పంచాయతీ సెక్రెటరీ విజన్ ఆంధ్ర రిపోర్టర్ వివరణ కోరగా, "మా దృష్టికి రాలేదు, మాకు ఎటువంటి సమాచారం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావును ఈ విషయంపై వివరణ కోరగా,ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జేసీబీతో కూల్చుతుండగా చింతకానిలో ఉన్న కార్యకర్తలు చూసి దానిని అడ్డుకున్నారు పేర్కొన్నారు...



## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ బలోపేతం..

**- పంచలింగాల్ లో నూతన కమిటీ ఎన్నిక**

**- ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి: కోడిగంటి మల్లికార్జున్ మాదిగ**

మర్పల్లి, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : మండలంలోని పంచలింగాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మర్పల్లి మండల ఇంచార్జి కోడిగంటి మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గ్రామ అధ్యక్షుడిగా సుభాన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా భాస్కర్ మాదిగ, ప్రసన్న మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దేవదానం మాదిగ, అధికార ప్రతినిధిగా భాగయ్య మాదిగ, కార్యదర్శులుగా సుగుణ్ కుమార్ మాదిగ, సురేష్ మాదిగ, కోశాధికారిగా రజినీకాంత్ మాదిగ, గౌరవ సలహాదారుగా వసంత మాదిగ, ప్రచార కార్యదర్శిగా సంతోష్ మాదిగలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా అనంతి మాదిగ, ప్రభాకర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మచ్చేందర్ మాదిగలను నియమించారు. ఈ సందర్భంగా కోడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మాదిగ విద్యార్థులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేపట్టిన "గో టు విలేజ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి మాదిగ బిడ్డలో ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలంతా ఐక్యంగా ఉండి జాతి అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు విజయ్ మాదిగ, మండల నాయకుడు చిట్టిబాబు మాదిగతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లల పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్‌కు 'టీఎస్జేయూ' వినతి**

**- నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

**- రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ నేతృత్వంలో కలెక్టర్‌తో భేటీ**



నిర్మల్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పెద్దపీట వేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీజేఖ) రాష్ట్ర కమిటీ కోరింది. బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను టీఎస్జేయూ రాష్ట్ర, జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. పురుషోత్తం నరగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్థానిక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ (కన్సెషన్) కల్పించేలా యాజమాన్యాలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

?నిర్మల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక:

అంతకుముందు, నిర్మల్ జిల్లా టీఎస్జేయూ గత కార్యవర్గ కాలపరిమితి ముగియడంతో రాష్ట్ర కమిటీ పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగే రమేష్, ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నిర్మల్ జిల్లా బాధ్యులకు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

?ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు సిరిగే రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు పనిచేస్తుందని, యూనియన్ జెండాను జిల్లాలో మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

లింగాల గణపురం జూన్ 10(విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ విష్ణు కుమార్ బడిబాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపాలని కోరడం జరిగింది. అదేవిధంగా డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులను పంపితే పాఠ్యపుస్తకాలు, నోటు బుక్ లు, మధ్యాహ్న భోజనం, ఉదయము పిల్లలకు రాగి జావా, పాలు మొదలగు పోషకాహారలు ఉచితంగా అందించడం జరుగుతుంది. అదేవిధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు అందరూ ఆలోచించి ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ మరియు వారి బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత వార్డు సభ్యులు దాసరి రాజేష్ శ్రీకాంత్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యాలు... ఘన విజయాలు

**ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల**

**ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రతిభ..**

**మెరిసిన నిరుపేద విద్యార్థులు**

**టాపర్లను సత్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

కుత్బుల్లాపూర్, జూన్ 10 (విజన్ ఆంధ్ర): పేదరికం ప్రతిభకు అడ్డుకాదని మరోసారి నిరూపించారు కె.ఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు. నాణ్యమైన విద్య, ఉపాధి ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి ప్రైవేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోమని చాటిచెప్పారు. అత్యుత్తమ ఫలితాలతో ప్రభుత్వ విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తూ ఇతర కళాశాలలకు దిక్సూచిగా మారింది.

నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వృత్తి విద్య అందించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన తండ్రి కె.ఎం. పాండు జ్ఞాపకార్థం స్వంత నిధులతో ఈ కళాశాలను నిర్మించారు. 2023 ఆగస్టు 17న ప్రారంభమైన ఈ కళాశాల తొలి విద్యా సంవత్సరంలో 368 మంది విద్యార్థులతో ప్రారంభమై, ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరానికి 926 మంది విద్యార్థులతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.

ఉపాధి కల్పనకు దోహదపడే వినూత్న కోర్సులు

విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో కళాశాలలో



సాధారణ కోర్సులతో పాటు పలు వృత్తి విద్యా కోర్సులను అందిస్తున్నారు. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులతో పాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ), కంపెనీ సెక్రటరీ (సీఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ), ఫార్మా టెక్నాలజీ వంటి ఉపాధి ప్రధాన కోర్సులు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. గత విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన ఫార్మా టెక్నాలజీ కోర్సులో 98 శాతం ఫలితాలు నమోదవడం విశేషం.

అద్భుత ఫలితాలతో మెరిసిన విద్యార్థులు

2026 విద్యా సంవత్సరంలో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో జి. భాగ్యశ్రీ -- 981, ఎంఎల్‌టీలో కె. పూజిత -- 970, కంపెనీ సెక్రటరీలో ఏ. అక్షయ, టీ. రోషిణి -- 966, ఎలక్ట్రికల్ టెక్నీషియన్‌లో ఎం. లిఖిత -- 943, పి. శ్రీహరి -- 936, ఎంపీసీ-2లో పి. జోష్ణ -- 981, వి. వర్షిత -- 951, వడ్ల వర్షిత -- 940, బైపీసీ-1లో వాలియా జబీన్ -- 428/470, సీఈసీ-2లో బి. సంజన -- 839, హెచ్ఈసీ-2లో కె. మాలతి -- 882 మార్కులు సాధించారు.

టాపర్లకు ఎమ్మెల్యే సత్కారం

ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను బుధవారం కుత్బుల్లాపూర్‌లోని తన నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శాలువాలతో సత్కరించి అభినందించారు.

'విద్యతోనే జీవితంలో వెలుగు'

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, విద్య ద్వారానే అజ్ఞానాన్ని రూపుమాపి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనే విశ్వాసంతో తన తండ్రి కె.ఎం. పాండు ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఇదే కృషితో ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడతామని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం కళాశాల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి ప్రధాన కోర్సులను ప్రారంభించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**

**- తెలంగాణ ఉద్యమకారుల ఓయూ జేఏసీ చైర్మన్ ఎండి రహీం!!**



కొల్లాపూర్ జూన్ 10 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ నియోజక వర్గం కోడేరు మండలంలో తెలంగాణ ఉద్యమకార అమరవీరులు శ్రీకాంత్ చారి గారి విగ్రహ ఆవరణంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం కర పత్రాన్ని స్థానిక ఉద్యమ కారులతో కలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, ఓయూ జెఏసి చైర్మన్ ఎండి రహీంలు విడుదల చేశారు. ముందుగా అమరుడు శ్రీకాంతాచారి కి జోహార్లు తెలుపుతూ ఘన నివాళు లర్పించారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ, జూన్ 21న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర ఉద్యమకారులు హాజరుకావాలని వాళ్లు పిలుపునిచ్చారు.

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇటి స్థలంతో పాటు పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో జూన్ 21 న ఇంద్ర పార్క్ వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ శతాబ్ద కాలంలో అతిపెద్ద ఉద్యమం జరిగింది అంటే అది కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాత్రమే అని ఆయన గుర్తు చేశారు. అలాగే అంత పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ ఉద్యమ వీరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం అని, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనమైన నివాళులు అర్పించారు .తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి ఉద్యమించిన ఉద్యమకారులందరినీ గౌరవించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నాం అని పిడమర్తి రవి అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కలేదు ఏదో కొంతమందికి చిన్న చిన్న పదవులు ఇచ్చిన ముఖం చాటేశారే తప్ప ,తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులకు కార్మికులకు తగిన ఫలాలు దక్కలేదు అని ,అలాంటి సందర్భంలో ప్రజా ప్రభుత్వం పాలనలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించాలని కేశవరావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి గుర్తింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ చర్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆహ్వానిస్తుంది. అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాదిమంది ఉద్యమకారుల పైన పోలీసు కేసు కాకపోవడం వల్ల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందరికీ ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలు దక్కకుండా పోతావేమో అనే అపోహములో అందరమూ ఉన్నాము అని,ఇలాంటి అపోహలు ఉన్న సందర్భంలో ఉద్యమకారులు అంత సంఘటితమై వారి హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైనది అని. అలాగే తెలంగాణ రాష్ట్ర కోసం వారి వారి స్థాయిలో ఉద్యమం చేసిన వారిని అందరిని గుర్తించి ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలను అందించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల సంఘంపై ఎంతైనా ఉంది అని ఆయన పేర్కొన్నారు .

తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్

1) ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి ,2) ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలి. 3) ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి. 4) ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి. ఈ నాలుగు ప్రధానమైన డిమాండ్లతో అప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారథి విద్యార్థి జేఏసీ చైర్మన్, ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో అనేక మంది మంత్రులను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని, అదేవిధంగా మీడియా సమావేశాలు నిర్వహించి ఈ మూడు డిమాండ్లను చెప్పడం జరిగింది అని ,కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు రావలసిన ఈ న్యాయమైన వాట గురించి తమ గొంతులు వినిపించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ఉద్యమకారుల సంఘానికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర పురావస్తు, సంస్కృతిక, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరుగుతుంది అని,జూన్ 21 2026 నాడు ఇందిరా పార్క్ లో వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారులతో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన రాష్ట్ర ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి...

---

# 12 ఏళ్ల మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

**- బిజెపి అధికార ప్రతినిధి సుధాకర్**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 10 : భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోడీ నేతృత్వంలో గత 12 ఏళ్లుగా దేశం అనేక సంక్షేమ పథకాలతో పాటుగా ఎనలేని అభివృద్ధిలో దూసుకుపోతుందని అధికార ప్రతినిధి గండే సుధాకర్, ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజులు తెలిపారు. దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం సాఫీగా కొనసాగుతున్న సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో దేశం కోసం ధర్మం కోసం మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరుతూ బుధవారం జగద్గిరిగుట్టలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వికసిత్ భారత్.. వికసిక్ తెలంగాణను ఆకాంక్షిస్తూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారం లోకి రాబోతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మోడీ పాలన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పార్సి ప్రకాష్, తేరాల శ్రీనివాస్, కైలాసం, నేతి శంకర్, రమేష్, స్వామి, మల్లేష్, వేణుగోపాల్, శ్రీధర్, దారం వెంకటేష్, సాయి రాఘవేంద్ర, చందు, రాధాకృష్ణ, సురేష్

# 5 కిలోమీటర్ల పరిధిలోని వారికే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**- 2బిహెచ్ కె ఇండ్లలో లేని వారికి నోటీసులు, నిర్మాణపు పనులను త్వరతిగతిన పూర్తి చేయాలి,**

**- హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి.పి.గౌతం, జిల్లా కలెక్టర్ తో కలిసి 2 బిహెచ్ కె కాలనీల్లో విస్తృతంగా పర్యటన,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 10 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మంచిలే అవుట్లు, అన్నిరకాల మౌలిక వసతులతో నిర్మించి మంజూరు చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో లబ్ధిదారులు అందరూ నివసించేలా చూడాలని, ఇండ్లు కేటాయించినా ఈ కాలనీల్లోకి షిఫ్ట కాని వారందరికీ మరోసారి నోటీసులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి వి.పి.గౌతం అధికారులను ఆదేశించారు. వివిధ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె కాలనీల్లోని పనులన్నిటినీ త్వరతగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి పలు 2 బిహెచ్ కె కాలనీల్లో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. బౌరంపేట, గండిమైసమ్మ, దుండిగల్ లోని 2 బిహెచ్ కె కాలనీల్లో పర్యటిస్తూ ఆయా కాలనీల్లో నివసిస్తున్న వారితో మాట్లాడారు.

దుండిగల్ ఫేజ్ -1 , డబుల్ బెడ్ రూం కాలనీలో పర్యటించి అక్కడి మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఇండ్లను కేటాయించిన లబ్ధిదారుల్లో ఇంకా చాలా మంది ఇక్కడ నివాసం ఉండని విషయాన్ని తెలుసుకుని, వారందరూ ఇక్కడికి తరలివచ్చేలా చొరవ చూపాలని, ఇక్కడ నివసించకపోతే ఇంటినీ రద్దు చేస్తామని మరోసారి నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని, వారికి సమాజంలో గౌరవం పెరిగేలా సొంత ఇంటి వసతిని కల్పించే లక్ష్యంతో చేపడుతున్న గృహ నిర్మాణ పథకాలని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన స్థానికులకు వివరించారు. తమకు ఇండ్లు కావాలని వేల మంది ప్రజలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినా ఉండటానికి ముందుకు రానివారికి కేటాయింపులను రద్దు చేసి అర్హులైన ఇతరులకు ప్రయోజనం కలిగిస్తామని స్పష్టం చేశారు. అలాగే దుండిగల్ ఫేజ్-2 కాలనీల్లోని పనుల పురోగతిని పరిశీలించి, త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మౌలిక వసతుల పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

2బిహెచ్ కె కాలనీల్లోని ఇండ్లను, సమీపంలోని 5 కిలోమీటర్ల పరిధిలో నివసించే వారికే కేటాయించాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకున్నదని ఈ మేరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నదని ఎండి గౌతం తెలిపారు. స్థానికంగా గండిమైసమ్మ ప్రాంతంలో ఇందుకు సంబంధించి జరుగుతున్న సర్వే ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్యకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ జి.వి.రమణారెడ్డి, జిల్లా హౌసింగ్ పిడి శ్రీ రమణమూర్తి, ఇంజనీర్లు పి.వి.రవీందర్ తోపాటు, స్థానిక రెవెన్యూ, వాటర్ వర్క్, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్య పరిష్కరిస్తా

**- పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 10: బస్తీలో నెలకొనే ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం కురిసిన వర్షంతో బస్తీలోని పలు రోడ్లలో వరద నీరు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో బుధవారం సంబంధిత అధికారులు ఆయా ప్రాంతంలో పర్యటించి వారి సిబ్బంది చేత వరద నీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంలో చంద్రారెడ్డి బస్తి వాసులతో కలిసి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ , అస్సోస్టస్ కాలనీ అధ్యక్షుడు నరేష్ , నేతలు కె.యాదగిరి , శంకర్ రెడ్డి లక్ష్మణ్, దాకోరి తిరుపతిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# గ్రామదేవతల ఆలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- అత్తెల్లి మనీషాఅనంతరెడ్డి**

చేవెళ్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఊరడమ్మ, మైసమ్మ దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామ అభివృద్ధిలో ఆధ్యాత్మిక విలువలకు అందరూ తోడ్పాటు అందించాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనీషా అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి ఊరేళ్లలో వార్డులో నిర్మిస్తున్న ఊరడమ్మ, మైసమ్మ దేవాలయాల నిర్మాణంలో భాగంగా వారు బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనిషాఅనంత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామదేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దేవాలయ నిర్మాణానికి ఉదారంగా రూ.50 వేల విరాళం అందించిన అత్తెల్లి మనీషా అనంతరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు చేసిన సహాయం ఇతర దాతలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామదేవతల కృపతో ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తుల దర్శనానికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులు చందు, రమేష్, యాదయ్య, బీరప్ప శ్రీనివాస్, కరుణాకర్ పవన్, శ్రీకాంత్, నాయకులు మాణిక్య రెడ్డి, డా. మల్గారి వైభవ్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, వెంకటేష్ పాగ, బండారి చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, జయసింహారెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి, అశోక్ వడ్డేగని, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**- వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతల ధర్నా**

**- 131, 132 డివిజన్లలో నీటి సరఫరాపై ప్రజల ఆందోళన**

**- లో ప్రెషర్, నీటి సరఫరాతో తీవ్ర ఇబ్బందులు**

**- పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలపై అధికారులకు వినతి**

**- త్వరితగతిన చర్యలు తీసుకుంటామని జీఎం హామీ**

కుత్బుల్లాపూర్, జూన్ 10 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131-కుత్బుల్లాపూర్, 132-జీడిమెట్ల డివిజన్లలో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి బుధవారం ఏపీఎచ్బీ కాలనీలోని వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు డివిజన్లలోని అనేక కాలనీల ప్రజలు గత కొంతకాలంగా తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ ఒత్తిడితో నీటి సరఫరా రావడం, నిర్ణీత సమయాలకు నీరు అందకపోవడం, తరచూ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం వల్ల ప్రజలు నిత్యావసర అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా పలు కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో పరిస్థితులు మరింత విషమించే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు అప్రమత్తమై శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 131, 132 డివిజన్లలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యను వెంటనే పరిష్కరించడం, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జనరల్ మేనేజర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 131, 132 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈడుగోనిపల్లిలో కేతి బచావో' అవగాహన సదస్సు

అయిజ జూన్ 10,( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో ఈడుగోనిపల్లి గ్రామంలో జిల్లా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జగ్గు నాయక్ ఆధ్వర్యంలో 'కేతి బచావో' కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు తగ్గించి, పచ్చి రొట్ట, పశువుల ఎరువు, నానో ఎరువులను వాడాలని అన్నారు,ప్రస్తుత వానాకాలంలో పెసర, మినుము, అలసంద, రాగులు, కొర్రలు వంటి స్వల్పకాలిక పంటలే సురక్షితం,ప్రభుత్వ పథకాల కోసం రైతులందరూ తప్పనిసరిగా వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల బడే సాబ్, ఉపసర్పంచ్ గోవిందమ్మ, ఏవో జనార్ధన్, ఏఈవో అనిల్ కుమార్, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# మాచర్లలో ప్రీ-ప్రైమరీ ప్రవేశాలు



గట్టు జూన్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. 5 ఏళ్ళు నిండిన చిన్నారులకు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో విద్య అందిస్తున్నట్లు హెడ్‌మాస్టర్ రాంబాబు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ఆటల ద్వారా బోధనతో పాటు ప్రత్యేక శ్రద్ధతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యుడు భీమేష్ నాయుడు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు గుర్తింపుగా మడే రాజేష్‌కు డాక్టరేట్ పురస్కారం



బెల్లంపల్లి, జూన్ 10 విజన్ ఆంధ్ర : పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సేవలందిస్తున్న మడే రాజేష్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఆయన అందిస్తున్న విద్యా, సామాజిక సేవలను గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ సంస్థ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన రాజేష్ వ్యవసాయ కూలీలు భీమయ్య, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో వృత్తి విద్యా కళాశాలను స్థాపించి ఉచిత విద్య, ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్‌లో త్వరలో జరిగే కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు.

ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

# దౌల్తాబాద్ ఐకేపీ సెంటర్ నిర్వాహకుడి తీరుపై రైతుల ఆగ్రహం

**- వడ్ల కొనుగోలులో తీవ్ర జాప్యం 10 రోజులు గడిచినా ట్యాబ్ ఎంట్రీలు నమోదు కాక రైతుల ఆందోళన**

దౌల్తాబాద్,జూన్ 10 (విజన్ ఆంధ్ర) : దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదు అన్న సామెతను తలపించేలా దౌల్తాబాద్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు రైతులు నెలల తరబడి ఎదురుచూసినప్పటికీ, కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకుంటున్న జాప్యాలు వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో నిర్వహణలో లోపాల కారణంగా రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు. దౌల్తాబాద్ ఐకేపీ కేంద్రంలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేసి పది రోజులు గడిచినప్పటికీ, సంబంధిత ట్యాబ్ ఎంట్రీలు నమోదు చేయకపోవడంతో రైతులు చెల్లింపుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల కథనం ప్రకారం, ధాన్యం కేంద్రానికి తరలించి తూకం వేసి కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాతే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ అవుతాయి. అయితే కొనుగోలు జరిగిన పది రోజులు గడిచినా ట్యాబ్ ఎంట్రీలు నమోదు కాకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఐకేపీ సెంటర్ నిర్వాహకుడు యాదగిరిని రైతులు ప్రశ్నించగా, మిల్లు యాజమాన్యంతో మాట్లాడిన తర్వాత ట్రక్ షీట్ నమోదు చేస్తాం అని సమాధానం ఇచ్చినట్లు రైతులు తెలిపారు. మిల్లు యాజమాన్యంతో సంప్రదింపుల పేరుతో ట్యాబ్ ఎంట్రీలు వాయిదా వేయడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం చేసిన అప్పులు తీర్చాల్సి ఉండటం, తదుపరి పంటల సాగుకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవాల్సిన పరిస్థితుల్లో చెల్లింపుల జాప్యం రైతులపై అదనపు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దౌల్తాబాద్ ఐకేపీ కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయించి, రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యాలకు కారణమైన అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేసి ధాన్యం కొనుగోలు అనంతరం ఆలస్యం లేకుండా ట్రక్ షీట్లు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## చరిత్ర తిరుగ రాసిన భారత ప్రధాని మోదీ జీ

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అయిజ జూన్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణం అధ్యక్షుడు తెలుగు నరసింహ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ , మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చాయివాలా నుండి ప్రధానమంత్రిగా ఎదిగి 4399 రోజులు పరిపాలించి చరిత్ర తిరగరాసారని అన్నారు. గతంలో కీ.శే.మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ 4398 రోజులు పరిపాలించాడని తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలించిన 4399 రోజులలో ప్రతిరోజుకు నిరంతరంగా 18 గంటలు పని చేసి అవినీతి లేని పాలనను భారత దేశానికి అందించారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి మన ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమసేన్ రావు. కాంపాటి భగత్ రెడ్డి,ప్రదీప్ కుమార్. లక్ష్మణ్ గౌడ్ ,ఖుషి,రాజశేఖర్ ,తూముకుంట అంజి ,భీమన్న ,శంకర్, ఆంజనేయులు, వీర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ చేసిన సీఐ. టి.శ్రీను



గద్వాల జూన్ 10 (విజన్ ఆంధ్ర) : వాహనదారులు ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాల గద్వాల సీఐ.టి.శ్రీను అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బుధవారం గద్వాల మండలం పూడూరు గ్రామంలో గద్వాల సీఐ టి.శ్రీను, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో సెల్ ఫోన్ల కంటే ముందుగా హెల్మెట్ పెట్టుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్లలో ప్రయాణం చేసే సమయంలో విధిగా సీటు బెల్టు ధరించాలని అన్నారు. ప్రమాదాల బారినపడి ప్రాణాలను కోల్పోయి కుటుంబ సభ్యులకు దూరం కావద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పరిశీలించిన అధికారులు



మక్తల్ జూన్ 10 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గోలపల్లి గ్రామ శివారులో 200 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ చంద్రసేనారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు రాము నిరంజన్ సత్యపాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వీలైనంత వేగవంతంగా చేయాలని, సంవత్సరం కాలంలోపు పనులు పూర్తి చేసి ఇంటిగ్రేటెడ్ స్కూలును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేలాది మంది విద్యార్థులు ఒకేచోట కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్య ను అభ్యసించేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు.అధికారులతో పాటు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్వారి రవికుమార్, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు

# నెహ్రూ రికార్డును అధిగమించిన ప్రధాని నరేంద్ర మోదీ

### - లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మహబూబ్‌నగర్ అర్బన్ జూన్ 10 (విజన్ ఆంధ్ర): దేశ ప్రధానిగా సుదీర్ఘకాలం కొనసాగిన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ అధిగమించిన సందర్భంగా బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1952 మే 13 నుండి 1964 మే 25 వరకు మొత్తం 4,388 రోజులు జవహర్‌లాల్ నెహ్రూ భారత ప్రధానిగా కొనసాగగా, నరేంద్ర మోదీ 2014 మే 26 నుండి 2026 జూన్ 8 వరకు 4,399 రోజులు ప్రధానిగా కొనసాగి ఆ రికార్డును అధిగమించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 2014 మే 26న భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ గత 12 ఏళ్లుగా దేశానికి నిర్విరామంగా సేవలందిస్తూ అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుడిగా చరిత్ర సృష్టించారని అన్నారు. గత ప్రధానుల కంటే భిన్నంగా సుపరిపాలన అందిస్తూ దేశ ప్రజల మన్ననలు పొందడమే కాకుండా ప్రపంచ దేశాల్లోనూ అభిమానులను సంపాదించుకున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు. దేశ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని కోరుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. పద్మజా రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, రాష్ట్ర నాయకులు పడాకుల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, వేణమ్మ, నాయకులు పోతుల రాజేందర్ రెడ్డి, పెద్ద నరసింహులు, కిషోర్ కుమార్, కార్పొరేటర్ పిట్టల యాదయ్య, గుబ భరత్ కుమార్, వీరన్న, శివలింగం, శ్రీశైలం యాదవ్, బాలేశ్వరమ్మ, రేగురి కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి నివేదిక వార్డు సభ



అయిజ జూన్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ లోని 16వ వార్డులో కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి నివేదిక వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి, 19 వార్డు కౌన్సిలర్ మాస్టర్ శేక్షావలి ఆచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా నిలుస్తూ, ప్రజల మధ్యనే 16వ వార్డు కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి ఉంటూ సేవలందిస్తున్నారని అన్నారు.ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజల విశ్వాసమే మా బలం -- అభివృద్ధే మా లక్ష్యం అనే నినాదంతో సభ ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరాజు, పుల్లన్ రాజు,బాబు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు వార్డు ప్రజలు, సభను విజయవంతం చేశారు.

# భారత ప్రధానిగా మోడీ రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక

### - బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ



బద్వేలు, జూన్ 10 (విజన్ ఆంధ్ర) భారత దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ వ్యాఖ్యానించారు.

?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 26, 2014న ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, దేశ ప్రధానిగా విజయవంతంగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు దేశ ప్రధానులుగా చేసిన వారిలో మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉండగా, తాజాగా నరేంద్ర మోడీ ఆ రికార్డును అధిగమించారని ఆమె గుర్తు చేశారు.

?ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడించిన దేశ ఖ్యాతినీ

?"గత పన్నెండేళ్లలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపకరమైన మార్పులు సంభవించాయనీ ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా మన దేశ ఖ్యాతి ఇనుమడించింది." అని సుప్రజ కొనియాడారు.

?2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై, సమర్థవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన దేశ ప్రజలు నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు వారు తనపట్ల ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ.సమర్థ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ట అమలు ద్వారా మోడీ వరుసగా దేశ ప్రధానిగా ఎన్నికవడం ఎంతో గొప్ప విశేషమని నారిశెట్టి సుప్రజ అన్నారు

# పట్టణంలో పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ

గద్వాల జూన్ 10 (విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని భీంనగర్ లో పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇంటి యజమాని రహ్మత్ ఉద్యోగం నిమిత్తం ఆఫీస్ కు వెళ్లాడు. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఇదే అదునుగా భావించిన దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. అయితే సాయంత్రం ఇంటికి రాగా అప్పటికే తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉండటంతో విషయాన్ని గమనించాడు. ఇంట్లో ఉన్న బీరువాను పగులగొట్టి ఇంట్లో ఉన్న 10-12 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి.గద్వాల టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి గద్వాల సీఐ టి.శ్రీను, ఎస్ఐ కళ్యాణ్ కుమార్ చేరుకొని పరిశీలించారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని పోలీసులు తెలిపారు.



# వృద్ధులకు చేతి కర్రలు అదజేత

కొత్తకోట జూన్ 10 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ మండలంలోని గ్రామాలలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తూ పలువురి మన్ననాలు పొందుతున్నాడు. అందులో భాగంగానే టీజీ మహేష్ జన్మదిన సందర్భంగా బుధవారం మండల పరిధిలోని వడ్డే వాటా గ్రామంలో దాదాపు 80 మంది వృద్ధులకు చేతి కర్రలతో పాటు స్టాండ్లను ను అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు పలువురు మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మండ్ల రాములు, లక్ష్మి కాంత్ రెడ్డి, గిరి, లక్ష్మీనారాయణ, భాను ప్రకాష్, రవి, పరశురాం, తిరుపతి, నక్కరాజు, రాఘవేంద్ర గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ప్రణాళికా, రూప కల్పన, అమలుపై గ్రామసభ

## - సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ జూన్ 10( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం స్పెషల్ ఆఫీసర్ బషీర్,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ సర్పంచ్ పెద్దపల్లి అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. సమావేశాలో గ్రామ అభివృద్ధి ప్రణాళికా, రూప కల్పన, అమలుపై చర్చించి. ముందుగా శుభ్రత, పరి శుభ్రత కింద సీసీ రోడ్డు, మురికి కాల్వలు నిర్మించడంతో పాటు మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు,తీర్మానం, చేసినట్లు, అలాగే పెద్దపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా చేస్తానని సర్పంచ్ శిరీష తెలిపారు.అర్ఐ మహీందర్ మాట్లాడుతూ ఓటర్లు ఒకే గ్రామం లో ఉండాలి, డబుల్ ఓటర్లు ఉండకూడదు త్వరలో బిఎల్ఓ.ల ద్వారా గ్రామం లో తిరిగి డబుల్ ఓటర్లు ను తొలగించలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బషీర్ , కార్యదర్శి వేణుగోపాల్,అర్ఐ .మహీందర్, ఏఈఓ, ఏపీఎం,జిపిఓ ,ఉప సర్పంచ్ లక్ష్మి నర్సింహా,వార్డు సభ్యులు, శివ, కిష్టన్న, సుజాత, పావని వెంకటేష్, అంజనమ్మ సవారీ, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామస్తులు, , యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓ ను నిలదీస్తున్న రైతులు

విజన్ ఆంధ్ర జూన్ 10 వీపనగండ్ల. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు గ్రామ సర్పంచ్ ముంత జ్యోతి బిచ్చన్న యాదవ్ అధ్యక్షులు వహించారు. గ్రామసభ లో వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్ మాట్లాడుతున్న సందర్భంలో రైతులు రైస్ మిల్లర్లు వరి ధాన్యం అన్లోడింగ్ చేయకపోవడంతో వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఐకెపి, మహిళా సంఘం, అధికారులు పట్టించుకోవడంలేదని నిలదీశారు. పండించిన పంటకు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు క్వింటాలుకు రెండు నుంచి మూడు కిలోల వరకు తరుగు తీయడం జరుగుతుందని, తరుగు ఇచ్చిన రైతుల మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని నిలదీశారు. తాసిల్దార్ వచ్చి గాన్ని కొనుగోలు, అన్లోడింగ్ పై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు గ్రామసభ నిర్వహించద్దామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు భూసార పరీక్షలు కూడా చేయడం లేదని, భూమిలో ఏ పోషకాలు తక్కువ ఉన్నాయి వాటికి సంబంధించిన అవగాహన కల్పించడం లేదని,



గ్రామానికి రెగ్యులర్గా వ్యవసాయ అధికారులు వారంలో ఎన్ని రోజులు వస్తారో, వారు తేదీలను ప్రకటించాలని పట్టు పట్టారు. రైస్ మిల్లర్ల దగ్గరికి వెళ్ళినప్పుడు ఐకెపి అధికారులు వ్యవసాయ అధికారులు మామూలు తీసుకుంటున్నారని రైతుల ముందే మాట్లాడడం జరుగుతుందని, అధికారులు మామూలుగా అలవాటు పడి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో ఇంకా ఆరు లారీల వరి ధాన్యం తరలించాల్సి ఉన్న, లారీల కొరతతో తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, గ్రామంలో కొనుగోలు చేసిన వెంబడి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఎన్ని ధాన్యం కొనుగోలు చేశారు

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 36వ డివిజన్‌లో వార్డు సభ

## అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ: కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు

పాల్వంచ ప్రతినిధి జూన్ 10(విజన్ ఆంధ్ర)

పాల్వంచ: ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 36వ డివిజన్ గట్టాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ శ్రీమతి పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు డివిజన్లో అర్హులైన ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

డివిజన్ అభివృద్ధి కార్యాచరణ గురించి వివరిస్తూ యుఐడిఎఫ్ గ్రాంట్ ద్వారా గట్టాయిగూడెం పరిధి లో సుమారు రూ.50 లక్షల విలువైన రోడ్లు, డ్రైనేజీ పనులకు కార్పొరేషన్ ద్వారా టెండర్లు పిలవగా, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

అలాగే వివిధ అభివృద్ధిపనులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌరవ రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు కి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.

గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని క్రైస్తవ సోదరుల



కోసం శ్మశానవాటిక స్థలం కేటాయించాలని కోరినట్లు, డివిజన్ కమ్యూనిటీ హాల్, విమెన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, 33 కేవీ హైటెన్షన్ లైన్ షిఫ్టింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని లిగౌరవ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి , ఎంపీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి కోరినట్లు వెల్లడించారు.

వార్డు సభ అనంతరం ఇందిరా మహిళాశక్తి పథకం కింద డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ శ్రీమతి పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, డివిజన్ నాయకులు పట్టా వీరకుమార్, చంద్ర వీరయ్య, అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ప్రాధాన్యత పచ్చదనమే లక్ష్యం

## - ఆర్. కొత్తగూడెంలో ఘనంగా గ్రామసభ

చర్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర) : చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన గ్రామసభ అర్థవంతంగా ముగిసింది, గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్తులకు దిశానిర్దేశం చేశారు.

స్వచ్ఛ భద్రాద్రి పై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు స్వచ్ఛ భద్రాద్రి కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు-2026'పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు, ప్రతి ఇంటి నుండి వచ్చే తడి, పొడి మరియు శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారానే స్వచ్ఛమైన వాతావరణం సాధ్యమని పంచాయతీ అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక దుకాణదారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా వేరుగా ఉంచి, ప్రజలకు



అసౌకర్యం కలగకుండా చూడాలని సర్పంచ్ రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

నిర్మూలన నుండి సంరక్షణ వరకు

ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై చర్చించారు, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని, జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, అలాగే నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం మనందరి బాధ్యతని, పచ్చదనం పెంచడం ద్వారానే ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించుకోగలమని ఆయన ఉద్ఘాటించారు.

నవనేతకు ఘన సన్మానం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా గ్రామానికి విచ్చేసిన ఇర్ప శ్రీనివాసరావు కు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు, సర్పంచ్ రవికుమార్ మరియు వార్డు సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, సీనియర్ నాయకులు ఇందుల రమేష్, జోగిరాజు, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, పంచాయతీ సెక్రెటరీ శోభారాణి, వార్డు సభ్యులు కొమరం భద్రయ్య, కణితి రజిని, చింతకాయల స్వరూప, పాయం లక్ష్మి, కారం సుధాకర్, చింతకాయల హరిబాబు (టీచర్), అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఫారెస్ట్ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఉదండాపూర్ డ్యామ్ వద్ద అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణా

- ఖానాపూర్ డిప్యూటీ సర్పంచ్‌పై ఆరోపణలు
- ఉదండాపూర్ డ్యామ్ వద్ద అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుక తయారీ, రవాణా
- ప్రతిరోజు నిరంతరం పట్టపగలు ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న ఖానాపూర్ డిప్యూటీ సర్పంచ్ నర్సింలు అలియాస్ దీచీవీ పై స్థానికుల ఆరోపణలు
- '»BNM" అక్షరాలున్న TS 06 UC 9960 టిప్పర్ ఫోటోలు వెలుగులోకి
- అధికారులు ప్రశ్నించకుండా అలా వచ్చి ఇలా వెనక్కి వెళ్తున్నారని స్థానికుల ఆరోపణలు

జడ్చర్ల, జూన్ 10,(విజన్ ఆంధ్ర): జడ్చర్ల మండలం ఉదండాపూర్ డ్యామ్ వద్ద అక్రమ ఇసుక తవ్వకాలు, ఫిల్టర్ ఇసుక తయారీ జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు నిరంతరం పట్టపగలు ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న ఖానాపూర్ డిప్యూటీ సర్పంచ్ బేరి. నర్సింలు అలియాస్ దీచీవీ, అనుమతులు లేకుండా ఉదండాపూర్ డ్యామ్‌లో ఇసుకను ఫిల్టర్ చేసి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. TS 06 UC 9960 నంబర్ గల టిప్పర్, వాహనంపై BNM ' అక్షరాలు ఉన్నాయి. ఫిల్టర్ ఇసుక టిప్పర్ కింద నుండి నీరు కారుతుండగా ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. ఉదండాపూర్ డ్యాం ప్రాంతంలో రాత్రిపూట కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని, పోలీసుల కంటపడకుండా తరలిస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సర్పంచ్‌పై అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా జరిగే ప్రదేశానికి వచ్చిన అధికారులు మాఫియాను ప్రశ్నించకుండా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెనక్కి వెళ్తున్నారని, ఇది అధికారులు–ఇసుక మాఫియా మధ్య అవగాహనకు నిదర్శనంగా కనిపిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, మైనింగ్, సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణం తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల భారీ ఆయుధ నిల్వలు స్వాధీనం

### కుట్రను భగ్నం చేసిన భద్రతా బలగాలు

చర్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర): ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టులు పన్నిన మరో భారీ కుట్రను భద్రతా బలగాలు సకాలంలో భగ్నం చేశాయి. సుక్మా--బీజాపూర్ సరిహద్దుల్లోని దట్టమైన అడవుల్లో భూగర్భంలో దాచిన భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాల నిల్వలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల అగ్రనేతల కదలికలకు, విధ్వంసక చర్యలకు ఆయువుపట్టుగా భావించే మల్యానగిరి అటవీ ప్రాంతంలో ఈ ఆపరేషన్ చేపట్టడం గమనార్హం.

పక్కా సమాచారంతో ఆపరేషన్

ఇటీవల లొంగిపోయిన ఒక మావోయిస్టు అందించిన అత్యంత కీలకమైన సమాచారం మేరకు, మల్యానగిరి డివిజన్, బీజాపూర్ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. మంగళవారం ఉదయం మెదిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిర్రులి, కటువాపదర్ అటవీ ప్రాంతాలను జల్లెడ పట్టాయి. గాలింపులో భాగంగా అడవిలో భూగర్భంలో రహస్యంగా పాతిపెట్టిన ప్లాస్టిక్ డ్రమ్ములను బలగాలు గుర్తించాయి. వాటిని తవ్వి చూడగా లోపల ఆయుధాలు, పేలుడు పదార్థాల గుట్ట కనిపించింది.

ఒక్కసారిగా నివ్వెరపరిచిన ఆయుధాల జాబితా

స్వాధీనం చేసుకున్న సామగ్రి చూస్తుంటే, మావోయిస్టులు ఎంతటి భారీ విధ్వంసానికి ప్లాన్ చేశారో అర్థమవుతోంది,
ఒక లైట్ మెషిన్ గన్ (ఎల్ ఎం జి ) రెండు ఇన్సాస్ రైఫిళ్లు, 8 కిలోల శక్తివంతమైన పేలుడు పదార్థం, రెండు టిఫిన్ బాంబులు, ఒక గ్రెనేడ్ 8 ఎలక్ట్రిక్ డిటోనేటర్ వైర్లు, వైర్‌లెస్ రిమోట్ స్విచ్, వాకీ-టాకీ, సోలార్ ప్లేట్ మరియు ఏకే-47 మ్యాగజైన్ లు స్వాధీనం చేసుకున్నారు

భద్రతా బలగాల అప్రమత్తత

ఈ ఆపరేషన్ గురించి జిల్లా ఎస్పీ వినోద్ పాటిల్ మీడియాకు వివరాలు వెల్లడించారు. భద్రతా బలగాల ఆపరేషన్లతో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు, వారి ప్రాబల్యం తగ్గించే క్రమంలో ఈ స్వాధీనం ఎంతో కీలకం ఆయుధాలను, పేలుడు పదార్థాలను సకాలంలో స్వాధీనం చేసుకోవడం ద్వారా పెద్ద ఎత్తున జరగబోయే ప్రాణనష్టాన్ని నివారించగలిగాం అని ఆయన పేర్కొన్నారు.

## క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయికి ఎదగాలి

### - బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తి జూన్ 10 (విజన్ ఆంధ్ర) క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సూచించారు.

కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో గత 30 రోజులుగా నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బృంగి ఆనంద్ కుమార్, క్రికెట్ సంఘం సభ్యులతో కలిసి శిక్షణ పొందిన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపుతో పాటు ఉన్నత భవిష్యత్తు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. కల్వకుర్తి మినీ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేసి, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో యువ క్రీడాకారుల కోసం క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించిన క్రికెట్ సంఘం



సభ్యులను ఆయన అభినందించారు.

రానున్న రోజుల్లో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకుడు దున్న సురేష్, క్రికెట్ సంఘం సభ్యులు సుధాకర్, హసన్, జహీర్, చెన్నకేశవులు, మహేష్ రెడ్డి, షఫీ, సీనియర్ క్రీడాకారులు రాజు, అతిఫ్ బారి, యశ్వంత్‌తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దివంగత నేత పుట్టపాక మహేంద్ర నాథ్ సేవలు చిరస్మరణీయం

### -అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట జూన్ 10 ( విజన్ ఆంధ్ర) సంఘసంస్కర్త మాజీ మంత్రి దివంగత నేత పుట్టపాక మహేంద్ర నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు బుధవారం 100వ జయంతి సందర్భంగా అచ్చంపేట పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మహేంద్ర నాథ్ సామాజిక న్యాయం ప్రజాసేవ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎన్నో శాఖలకు మంత్రిగా పనిచేసే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి కోసం కృషి చేశాడు అన్నారు మహేంద్ర నాథ్ జయంతి వేడుకల్లో ఆయన మనవడు కూడా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ రామనాథం బీసీ నాయకులు కాశన్న యాదవ్ మహబూబ్ అలీ గౌరీ శంకర్ ఖాదర్ మల్లికార్జున్ కపిలవాయి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తాం

వెల్దండ జూన్ 10 (విజన్ ఆంధ్ర.) ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలను గుర్తించి వారికి అండగా ఉంటామని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేసి 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీడీఓ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, ఎంపీవో లక్ష్మణ్, పశు వైద్యాధికారి డాక్టర్ వనజా, ఎఎస్ఐ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ అధికారి సురేందర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ హిమబిందు, అగ్రికల్చర్ ఏఈ రాజ్ కుమార్, ఆర్ డబ్లుఅస్ మండల అధికారి ప్రవీణ్, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్, ఎచ్ఎం సుగుణ, వార్డు సభ్యులు వాణి పురుషోత్తం, మల్లీశ్వరి రంగనాథం, కవిత రమేష్, వెంకటేష్, దేవేందర్, రమేష్,మానస రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## 39 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు

### పథకాల కోసం పైసా ఇవ్వొద్దు: కడియం శ్రీహరి

ధర్మసాగర్, జూన్ 10 విజన్ ఆంధ్ర) :ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఎవరూ మధ్యవర్తులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ లబ్ది నేరుగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 39 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.39.04 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ తదితర పథకాల కోసం ఎవరూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా సుపరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ముగిసిన టిటిసి శిక్షణ శిబిరం

పాలమూరు, జూన్ 10 (విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రం మహబూబ్ నగర్ ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో టీసీసీసి చిత్రలేఖన కోర్స్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది నెల రోజులుగా డ్రాయింగ్ పై అభ్యర్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు ఆర్ట్ డైరెక్టర్ , వెంకట్ రాములు, లాజిస్టిక్ ఇంచార్జి అబ్దుల్ బసిద్ , కోఆర్డినేటర్ వెంకటస్వామి,తదితరులు పాల్గొని మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో కళా నైపుణ్యాలను మెరుగుపరచుకొని భవిష్యత్తు తరాలకు కళా నైపుణ్యాలను అందించాలని అన్నారు అదేవిధంగా తొలిసారిగా టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ (టీసీసీ )ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు శిక్షణ పొందిన డ్రాయింగ్ తెలుగు మీడియం ఏ సెక్షన్ , ఇంగ్లీష్ మీడియం బి సెక్షన్ విద్యార్థులు, శిక్షణ అందించిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సుమన్ మహారాజ్, విక్టర్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఉదయ్ కుమార్, సునీత, శ్రీలత, సుమతి, కవిత, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ సభ్యురాలు యంగల సత్యవేద మృతి

బోనకల్, జూన్ 10 (విజన్ ఆంధ్ర) మండలంలోని కలకోట గ్రామానికి మత్యశాఖ సోసైటీ మాజీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు యంగల యేలేషు సతీమణి, సిపిఐ సభ్యురాలు యంగల సత్యవేద(73) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతదేహాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగల వెంకటమ్మ, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్లు పార్టీ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతురాలికి నలుగురు కుమారులు ఉన్నారు. నివాళు లర్పించి వారిలో సిపిఐ నాయకులు యంగల కేరి, వార్డు సభ్యులు యంగల కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు తోటపల్లి దావీదు, బిఆర్ఎస్ నాయకులు ఇటికాల శ్రీనివాసరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్కే అబ్బాస్మీయా, మాజీ ఎంపిటీసీ మాతంగి సామ్రాజ్యం తదితరులున్నారు.

# అక్రమ ఇసుక వేలం

## రూ. 1.90వేల ఆదాయం

ముధోల్:10జూన్:విజన్ ఆంధ్ర. ఇటీవల అక్రమంగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న ఇసుక ను అధికారులు పట్టుకున్నారు. బుధవారం
మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో పట్టుకున్న హైచర్01, టిప్పర్లు4 ,మూడు ట్రాక్టర్లు గాను వేలంపాట నిర్వహించగా 24 మంది రూ.1000 ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నట్లు ముధోల్ డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు తెలిపారు.బహిరంగ వేలం పాటను చేపట్ట పోటాపోటీగా వేలంపాట దారులు పాల్గొనగా రూ. లక్ష90వేల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు డిప్యూటీ తహాసిల్దార్ తెలిపారు



# ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జూన్ 10 (విజన్ ఆంధ్ర ): వనపర్తి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, కిచెన్ షెడ్స్ సహా పలు అంశాలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మరుగుదొడ్ల సౌకర్యం లేని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాలకు మరుగుదొడ్లు అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం తప్పక ఉండాలని, టాయిలెట్ సౌకర్యం లేని పాఠశాలలు ఒక్కటి కూడా ఉండటానికి వీళ్ళేదని ఆదేశించారు. గతంలో విద్యాశాఖ అధికారుల నుంచి తెప్పించుకున్న నివేదిక ప్రకారం 97 పాఠశాలలకు టాయిలెట్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వాటిల్లో కొన్ని పాఠశాలల్లో నిర్మాణాలు పూర్తి కాగా, 26 పాఠశాలల్లో నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలల్లో మంజూరైన కిచెన్ షెడ్యూల్ నిర్మాణాలను కూడా త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, జిల్లాలోని ఎంఈఓ లు తమ పరిధిలోని పాఠశాలల్లో అపార్ ఐడీల జనరేషన్ ప్రక్రియ పెంచాలన్నారు. దాంతో పాటుగా యూడైస్ అప్డేషన్, ఎంఈఓ ల స్కూల్ విజిట్స్ కూడా పెరగాలని ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు సంబంధించి మండల అధికారులు తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. జిల్లాలో అన్ని పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

ఉపాధి హామీ పథకంలో భాగంగా మొత్తం యాక్టివ్ జాబ్ కార్డుల్లో 40% కూలీలకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు ఆదేశించారు. కొత్త పనులు చేపట్టి కూలీలకు పని కల్పించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులు, వార్డు మెంబర్లకు ఇంకుడు గుంతలను మంజూరు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకం కోసం స్థలాలను గుర్తించి కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని ఆ దిశగా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని సూచించారు. ఇక జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులను గుర్తించి వేగంగా వారి దరఖాస్తులను ఉన్నతాధికారులకు ఫార్వర్డ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా లబ్ధిదారులకు 20వేల రూపాయల లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలో గ్రామ కార్యదర్శులు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా 'ఏక్ పేడ్-మాకే నామ్' అనే వాల్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి విఠోబా, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొరపట్ల గ్రామ ఉపసర్పంచ్ పొట్ల చెరువు కృష్ణ జన్మదిన వేడుకలు

విజన్ ఆంధ్ర హత్నూర హత్నూర మండలం పరిధిలోని బోరుపట్ల గ్రామ ఉపసర్పంచ్ పొట్ల చెరువు కృష్ణ గారి జన్మదిన వేడుకలు గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి మాజీ సర్పంచ్ కిష్టయ్య పాలకవర్గ సభ్యులు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోరు పట్ల ఉప సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ తనపై ప్రేమతో జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ జన్మ దిన వేడుకల్లో పాలకవర్గ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# అడవిలో తగ్గుతున్న ఆయుధాల చప్పుడు

## - తుపాకీ నీడల నుంచి జనజీవన స్రవంతిలో ఉపాధి వైపు

చర్ల, జూన్ 10 (విజన్ ఆంధ్ర): ?ఒకప్పుడు తెలంగాణ గడ్డపై విప్లవ నినాదాలతో దద్దరిల్లిన అడవులు, నేడు నిశ్శబ్దాన్ని ఆహ్వానిస్తున్నాయి, దశాబ్దాల పాటు భయం, హింస, ఆదర్శాల మధ్య ఊగిసలాడిన మావోయిస్టు ఉద్యమం, ఇప్పుడు తన చివరి అంకానికి చేరుకుంది, తుపాకీని వదిలి కలం పట్టడానికి, అడవిని వీడి కుటుంబంతో కలిసి జీవించడానికి మాజీ మావోయిస్టు లు చూపుతున్న ఆసక్తి, మారుతున్న సామాజిక దృక్పథానికి నిదర్శనం.

?ప్రభుత్వ మానవీయ హస్తం

?లొంగిపోతున్న మావోయిస్టులను కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిని సమాజంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తోంది, అడవిలో ప్రాణ భయంతో గడిపిన వారికి, ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక భరోసా, ఇళ్ల స్థలాలు మరియు జీవనోపాధి అవకాశాలు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి, హింస ద్వారా కాకుండా, రాజ్యాంగ పరిధిలో సమస్యల పరిష్కారం సాధ్యమని గుర్తించిన యువత, విద్యావకాశాలను అందిపుచ్చుకుంటూ ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.

?ఆపరేషన్ కగార్ తో కదిలిపోయిన పునాదులు

?దండకారణ్యం కేంద్రంగా సాగుతున్న 'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల నెట్వర్క్ను ఛిన్నాభిన్నం చేసింది. అత్యాధునిక నిఘా వ్యవస్థ, వ్యూహాత్మక గస్తీ వల్ల అడవిలో వారికి కనీస రక్షణ కరువైంది, ముఖ్యంగా, వరుస ఎదురుకాల్పులు, కీలక నేతల మరణాలు మరియు అనారోగ్య సమస్యల వల్ల వయసు పైబడిన సీనియర్ క్యాడర్ తీవ్ర నిరాశలోకి జారుకుంది, ఆదర్శాల కోసం అడవికి వెళ్లిన యువత సైతం, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో హింస కంటే ప్రశాంతమైన జీవనమే ఉత్తమమని భావించి స్వచ్ఛందంగా లొంగుబాటు ఉపాధికి ఒక మార్గం అయింది.

?తెలంగాణలో ఆఖరి అధ్యాయం

?ఒకప్పుడు ఉద్యమానికి ఆయువుపట్టుగా ఉన్న తెలంగాణలో ఇప్పుడు మావోయిజం దాదాపు కనుమరుగైందనే చెప్పవచ్చు, గూఢచర్య వ్యవస్థ బలోపేతం కావడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో మావోయిస్టులకు ప్రజా మద్దతు కరువైంది, దట్టమైన అటవీ మార్గంలో సైతం నిఘా వ్యవస్థ సంపూర్ణంగా పని చేస్తూ మావోల కదలికలను పసిగట్టేస్తుంది దీంతో చేసేది లేక లొంగుబాటే బాటగా మారింది. పోలీస్ వర్గాల సమాచారం మేరకు, ఒకప్పుడు తెలంగాణ అడవులను శాసించిన కీలక కేడర్లో, ప్రస్తుతం వేళ్లపై లెక్కపెట్టగలిగే అతి తక్కువ సంఖ్యలో మాత్రమే అగ్రనేతలు మిగిలి ఉన్నారు, వీరిలో చాలామంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, వయసు రీత్యా పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనలేకపోతున్నట్లు తెలుస్తోంది. అత్యంత కీలకమైన ఈ చివరి ఇద్దరు నేతలు కూడా లొంగిపోవడమో లేదా పూర్తిగా కనుమరుగవ్వడమో జరిగితే, దశాబ్దాల తెలంగాణ నక్సలిజం చరిత్రలో ఆ అధ్యాయం శాశ్వతంగా ముగిసినట్లే.

?తుపాకీ పట్టిన చేతులు నేడు కలం పడుతుండటం, అడవిని వీడి జనజీవన స్రవంతిలోకి వస్తుండటం సమాజంలో వస్తున్న మార్పుకు నిదర్శనం. అజ్ఞాతవాసం వీడి వస్తున్న ఈ 'అన్నలను' సమాజం సాదరంగా ఆహ్వానిస్తోంది, హింస లేని ప్రశాంత జీవనం వైపు వారు చేస్తున్న ప్రయాణం, తెలంగాణలో కొత్త శకానికి నాంది పలుకుతోంది.

# భూమన కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయి...

**భూమన బాధితులు త్వరలో రోడ్డు మీదకి రావడం ఖాయం ...**

**శాప్ చైర్మన్ రవి నాయుడు..**

**తిరుపతి కి శాపంగా మారిన భూమన కుటుంబం...**

**టీడీపీ సీనియర్ నేత జేబి. శ్రీనివాస్...**




తిరుపతి, మే 10 : తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ ల అరాచకాలు, పాపాలు రోజురోజుకు ఎక్కువ అయిపోతున్నాయని, వారి పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయని శాప్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి అనిమిని రవి నాయుడు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులతో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు మీడియాతో మాట్లాడారు. భూమన కుటుంబ దౌర్జన్యాలకు, భూ ఆక్రమణలకు మోసపోయిన బాధితులంతా త్వరలో రోడ్డుమీదకు రావడం ఖాయమన్నారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి స్థలాలను, భూములను దౌర్జన్యంగా లాక్కోవడం భూమన కుటుంబానికి మొదటి నుంచి అలవాటేనని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి నీచమైన చరిత్ర తిరుపతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందేనని, ఆయన నీతి మాటలు మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తిరుపతి నియోజకవర్గంలో ఉన్న రెండు బలమైన సామాజిక వర్గాలను అణచివేయాలని మొదటి నుంచి కరుణాకర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రవి నాయుడు హెచ్చరించారు. అనంతరం టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమన అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఉన్న సమయంలో నగరపాలక సంస్థ టి డి ఆర్ బాండ్ల పేరిట వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులే తేల్చి చెప్పారన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రానికి భూమన కుటుంబం శాపంలా తయారైందని ఆరోపించారు. తిరుపతి నగరం అంటే శ్రీ వెంకటేశ్వర స్వామి గుర్తుకు వస్తుందని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి అంటే దొంగ ఓట్లు, గంజాయి, వందల కోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం,లకు నిలయంగా మార్చేశారని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డిని నమ్ముకున్న అధికారులు నేడు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తిరుపతి నియోజకవర్గాన్ని ఏదో ఉద్ధరింప చేస్తారని తండ్రి, కొడుకు చంకలు గుద్దుకుంటూ మురిసిపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాములో వాళ్ళిద్దరూ చేసిన అరాచకాలు, అన్యాయాలు దౌర్జన్యాలు భూ ఆక్రమణలకు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 63 వేల ఓట్ల తేడాతో ప్రజలే ఓడించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచారని, సొంత బాబాయ్ గొడ్డలిపోటుకు గురైన విషయం రెండు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుసునన్నారు. అలాంటి పార్టీలో ఉన్న కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ లకు వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తిరుపతిలో భూమన కుటుంబాన్ని నమ్ముకుని ఆస్తులు అమ్ముకున్న వాళ్ళకి వారిద్దరూ పొడిచిన వెన్నుపోటు అందరికీ తెలిసిందే అన్నారు. కరుణాకర్ రెడ్డి ఒక డ్రామా కంపెనీ నడుపుతున్నాడని, ఇంట్లోనే సెట్టింగులు వేసి డ్రామా ఆర్టిస్టులతో భూమన కుటుంబం ఆడే నాటకాలు తిరుపతి జనం ఎప్పటికీ నమ్మే పరిస్థితులలో లేరన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే తిరుపతి నగర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, మాచర్ల రఘురాం, తెలుగు యువత నేత రంజిత్ నాయుడు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా భద్రతపై ప్రత్యేక దృష్టి

**అరైవ్ అలైవ్ అవగాహన**

**ట్రాఫిక్ అమలు చర్యలను మరింత కట్టుదిట్టం సీపీ సుమతి**

విజన్ ఆంధ్ర(10)మల్కాజిగిరి రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం, తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్, నాలుగో దశలో భాగంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం విస్తృత కార్యక్రమాలు నిర్వహించింది,

కమిషనరేట్ పరిధిలోని ఐదు ప్రధాన బ్లాక్ స్పాట్ల వద్ద డీసీపీ స్థాయి అధికారులు, రోడ్డు భద్రత భాగస్వామ్య శాఖల ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు, అనంతరం నేరేడ్మెట్ లోని కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో మొత్తం 401.8 కిలోమీటర్ల రోడ్డు నెట్వర్క్ ఉ ఒడగా, 2026 జనవరి నుంచి మే వరకు 1,466 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి, వీటిలో 134 ప్రాణాంతక ప్రమాదాలు చోటుచేసుకుని 143 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు, గత సంవత్సరాలతో పోలిస్తే ప్రమాదాలు, మరణాల సంఖ్యలో తగ్గుదల నమోదైనట్లు తెలిపారు, సమీక్షలో మొత్తం 43 బ్లాక్ స్పాట్లు, 20 హాట్ స్పాట్లు తక్షణ చర్యలు అవసరమైన ప్రాంతాలుగా గుర్తించ బడ్డాయి, 2025లో గుర్తించిన 50 బ్లాక్ స్పాట్లలో 342 ప్రాణాంతక, తీవ్ర గాయాల ప్రమాదాలు జరిగి 232 మంది మరణించినట్లు వెల్లడించారు, అన్ని రహదారుల్లో విజయవాడ హైవే అత్యంత ప్రమాదకర మార్గంగా గుర్తించ బడింది, 2026మే వరకు ఈ మార్గంలో 259 ప్రమాదాలు జరిగి 17 మంది ప్రాణాలు కోల్పోయారు, రోడ్డు భద్రత మెరుగుదల కోసం బ్లాక్ స్పాట్ల సవరణ, రోడ్డు ఇంజినీరింగ్ పనులు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, హైవే పెట్రోలింగ్ బలోపేతం, ప్రత్యేక పార్కింగ్ సదు పాయాలు, ట్రాఫిక్ అమలు చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగించు కోవాలని, మద్యం సేవించి వాహనాలు నడప వద్దని సూచించారు, ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్లో సహాయం చేయాలని కోరారు.

రాహ్ వీర్ గుడ్ సమారిటన్ పథకం కింద, ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి రూ 25 వేల నగదు బహుమతి అందజేస్తుండగా, పీఎం రాహత్ పథకం ద్వారా బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు, అలాగే హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి 50వేల పరిహారం అంద జేస్తున్నట్లు వెల్లడించారు, రోడ్డు ప్రమాద మరణాల తగ్గింపే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు,

## మల్కాజ్గిరిలో కాల్పుల కలకలం

**-భార్యను తుపాకీతో కాల్చి చంపిన భర్త అరుణ్,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 10( విజన్ ఆంధ్ర ప్రతినిధి):

మల్కాజ్గిరి ప్రాంతంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న కుటుంబ వివాదం చివరికి హత్యకు దారి తీసింది. భార్య ఉషారాణిని ఆమె భర్త అరుణ్ తుపాకీతో కాల్చి హతమార్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల సమాచారం ప్రకారం, అరుణ్, ఉషారాణి మధ్య గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. పలుమార్లు ఘర్షణలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారుజామున "మాట్లాడుకుందాం" అంటూ ఉషారాణిని పిలిపించిన అరుణ్, ముందస్తు ప్రణాళికతో మరో వ్యక్తి సహాయంతో ఆమెపై కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాల్పుల ఘటనలో ఉషారాణి అక్కడికక్కడే మృతి చెందగా, నిందితుడు అరుణ్ పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో అరుణ్ గతంలో కూడా తుపాకీతో బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. మూడు నెలల క్రితం అంబర్పేట్ ప్రాంతంలో తుపాకీతో హల్చల్ చేసిన కేసులో కూడా అతడి పేరు ఉన్నట్లు సమాచారం. అలాగే పాతబస్తీకి చెందిన కొందరి ద్వారా అక్రమంగా తుపాకీ సంపాదించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి



ముధోల్:10జూన్:విజన్ ఆంధ్ర : వాహనదారులు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాం టెక్ గ్రామంలో గ్రామ సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. డిఫెన్స్ వ్ డ్రైవింగ్ చేసేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను ముందస్తుగా గమనించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. గంజా గస్నీని గ్రామాల్లో లేకుండా నివారించాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తకోట జూన్ 10 (విజన్ ఆంధ్ర): కొత్తకోట : మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి పి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పి విశ్వేశ్వర్ మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ప్రజానీకానికి మరింత సేవలు చేసి ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు అయ్యన్న ,ఎరుకలి తిరుపతి, గాడిల ప్రశాంత్, రవీందర్ రెడ్డి, ఖాజా మైనోద్దీన్, మెగా రెడ్డి, ఆస్కాని శ్రీనివాసులు, సత్యం యాదవ్, సింధు వెంకటేష్, కుమ్మరి తిరుపతయ్య, రాజశేఖర్, వినోద్ సాగర్, మహేష్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.